RNI : APTEL/2021/80255

# గరుడ ధాత్రి

GARUDA TELUGU NEWS

GARUDA DHATRI DAILY తెలుగు దిన పత్రిక



పబ్లిషర్ తిరుపతి | సంపుటి :05 సంచిక : 280 పేజీలు :08 | శనివారం అక్టోబర్ 18 2025


## భారతదేశ పురోగతికి నదులే రహదారులు: ప్రధాని మోదీ



**-జలమార్గాల అభివృద్ధిపై కేంద్ర మంత్రి సోనోవాల్ వ్యాసం షేర్ చేసిన ప్రధాని మోదీ**

**-2014లో 5గా ఉన్న జాతీయ జలమార్గాలు ఇప్పుడు 111కి పెంపు-పదేళ్లలో 18 నుంచి 145 మిలియన్ టన్నులకు చేరిన సరకు రవాణా**

**-రివర్ టూరిజంలోనూ భారీ వృద్ధి... 25 క్రూయిజ్ నౌకలు ఏర్పాటు-వికసిత్ భారత్ లక్ష్యంలో జలమార్గాలే కీలకమన్న కేంద్రం**

భారతదేశ నదులు కేవలం వారసత్వ చిహ్నాలు మాత్రమే కావని, అవి దేశ ప్రగతికి కొత్త రహదారులుగా మారాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభిప్రాయపడ్డారు. గత కొన్నేళ్లుగా దేశంలో జలమార్గాలను అభివృద్ధి చేయడం ద్వారా రవాణా, పర్యాటక రంగాలు బలోపేతం అయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు కేంద్ర మంత్రి శర్బానంద సోనోవాల్ రాసిన ఒక ప్రత్యేక కథనాన్ని ప్రధాని శుక్రవారం తన 'ఎక్స్' సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నారు.

"వికసిత్ భారత్ నిర్మాణం దిశగా పునరుజ్జీవం పొందిన మన జలమార్గాలు ఎలా పయనిస్తున్నాయో" వివరిస్తూ సోనోవాల్ ఈ వ్యాసాన్ని రాశారు. ఒకప్పుడు మన దేశంలో నదులే ప్రధాన రవాణా మార్గాలుగా ఉండేవని, రోడ్లపై ట్రక్కుల హవా పెరగకముందే పట్నా, దిబ్రూగఢ్ వంటి ప్రాంతాల నుంచి కోల్‌కతాకు సరుకులు నదుల మీదుగానే చేరేవని సోనోవాల్ గుర్తుచేశారు. "భారత నదులే మన తొలి హైవేలు. కాలక్రమేణా రైలు, రోడ్డు మార్గాలు రావడంతో వాటి ప్రాధాన్యం తగ్గింది" అని ఆయన తెలిపారు.

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం, భారత అంతర్గత జలమార్గాల ప్రాధికార సంస్థ (ఐడబ్ల్యూఏఐ) కృషితో ఇప్పుడు నదులకు మళ్లీ పూర్వ వైభవం వస్తోందని సోనోవాల్ వివరించారు. 2014 వరకు దేశంలో కేవలం 5 జాతీయ జలమార్గాలు మాత్రమే ఉండగా, ఇప్పుడు వాటి సంఖ్య 111కి పెరిగిందని, వీటిలో 32 ఇప్పటికే కార్యకలాపాలు సాగిస్తున్నాయని ఆయన వెల్లడించారు. ఈ మార్పు వల్ల తక్కువ ఇంధన వినియోగం, తక్కువ కాలుష్యం, చౌకైన రవాణా వంటి ప్రయోజనాలు కలుగుతాయని అన్నారు.

జలమార్గాల ద్వారా సరకు రవాణాలో అద్భుతమైన పురోగతి కనిపిస్తోందని గణాంకాలతో సహా వివరించారు. 2013-14లో కేవలం 18 మిలియన్ టన్నులుగా ఉన్న సరకు రవాణా, 2024-25 నాటికి 145 మిలియన్ టన్నులకు పెరిగిందని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో 2030 నాటికి 200 మిలియన్ టన్నులు, 2047 నాటికి 250 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించుకుందని తెలిపారు.అదే సమయంలో నదీ పర్యాటకం (రివర్ టూరిజం) కూడా వేగంగా అభివృద్ధి చెందుతోందని సోనోవాల్ అన్నారు. దశాబ్దం క్రితం కేవలం 5 క్రూయిజ్ నౌకలు మాత్రమే ఉండగా, ప్రస్తుతం 13 జలమార్గాల్లో 25 క్రూయిజ్ నౌకలు సేవలందిస్తున్నాయని చెప్పారు. గంగా, బ్రహ్మపుత్ర, కేరళ బ్యాక్‌వాటర్స్ ఈ రంగంలో ముందున్నాయని, వారణాసి, కోల్‌కతా, పాట్నా, గౌహతి వంటి టెర్మినళ్లను ఆధునికీకరిస్తున్నామని ఆయన తన వ్యాసంలో పేర్కొన్నారు

## మల్లన్న సాక్షిగా నీచ రాజకీయాలు చేశారు:

**-ప్రధాని మోదీపై ఎక్స్‌లో వైఎస్ షర్మిల విమర్శలు**

**-కర్నూలులో మోదీ దీపావళి టపాసు తుస్సుమందన్న షర్మిల**

**-ఏపీకి వచ్చి బీహార్ ఎన్నికల కోసం కాషాయ వేషమంటూ ఎద్దేవా**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కర్నూలు పర్యటనపై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రధాని పర్యటన ఒక "తుస్సుమన్న దీపావళి టపాసు"లాంటిదని ఆమె ఎద్దేవా చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి బీహార్ ఎన్నికల కోసం కాషాయ వేషం కట్టారని, శ్రీశైలం మల్లన్న సాక్షిగా నీచ రాజకీయాలకు తెరలేపారని ఎక్స్ వేదికగా ఆరోపించారు. రాష్ట్ర ప్రజలను మరోసారి ఘరానా మోసం చేశారంటూ మండిపడ్డారు. శ్రీశైలం క్షేత్ర అభివృద్ధి విషయంలో ప్రధాని మోదీకి చిత్తశుద్ధి లేదని షర్మిల విమర్శించారు. "మల్లన్న ఆలయ అభివృద్ధికి ఒక్క రూపాయి అయినా ఇచ్చారా? రూ. 1,657 కోట్లతో పెండింగ్‌లో ఉన్న మాస్టర్ ప్లాన్ మీకు కనిపించలేదా?" అని ఆమె ప్రశ్నించారు.

2



## మైనింగ్ లీజుల్లో వడ్డెర కులస్తులకు 15 శాతం రిజర్వేషన్లు



**-సీనరేజి, ప్రీమియంలో 50 శాతం రాయితీ ఇవ్వాలని నిర్ణయం**

**-రాష్ట్ర ఖనిజ సంపదపై పూర్తిస్థాయి అధ్యయనానికి సీఎం ఆదేశం**

**-గనుల తవ్వకాలపై శాటిలైట్, డ్రోన్లతో పటిష్ఠ నిఘా**

**-ఉచిత ఇసుక విధానం సామాన్యుడికి చేరేలా చూడాలని స్పష్టం**

**-పెండింగ్‌లో ఉన్న 6,500 మైనింగ్ దరఖాస్తులకు గ్రీన్ సిగ్నల్**

2

రాష్ట్రంలో వడ్డెర సామాజిక వర్గానికి ఆర్థికంగా చేయూతనిచ్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. మైనింగ్ లీజుల కేటాయింపులో వారికి 15 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అవసరమైన విధానాన్ని తక్షణమే రూపొందించాలని గనుల శాఖ అధికారులను ఆదేశించారు. సీనరేజి, ప్రీమియం వంటి చెల్లింపుల్లో వారికి 50 శాతం రాయితీ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ అంశంపై పూర్తి ప్రతిపాదనలు సిద్ధం చేసి, తదుపరి కేబినెట్ సమావేశంలో చర్చకు తీసుకురావాలని సూచించారు. శుక్రవారం సచివాలయంలో గనులు, భూగర్భ వనరుల శాఖ, ఉచిత ఇసుక విధానంపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వడ్డెర్లకు లీజులు కేటాయించడమే కాకుండా, వారిని ఎంఎస్ఎంఈలుగా ప్రోత్సహించేలా ప్రస్తుత పాలసీలతో అనుసంధానం చేయాలని దిశానిర్దేశం చేశారు.వెనుకబడిన వర్గాలైన వడ్డెర్లకు ఆర్థిక ప్రయోజనాలు కలిగేలా లీజు కేటాయింపు విధానాన్ని రూపొందించాలని సీఎం స్పష్టం చేశారు. మైనింగ్ లీజుల కేటాయింపుతో పాటు వారు ఎంఎస్ఎంఈలుగా ఎదిగేందుకు కూడా ప్రస్తుతం ఉన్న పాలసీని అనుసంధానించాలని అన్నారు.

## ప్రజల్లోకి కవిత

**అక్టోబర్ 25 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'జాగృతి జనయాత్ర'**

**-ప్రజా సమస్యలే ప్రధాన అజెండాగా రాష్ట్రవ్యాప్త పర్యటన**

**-ఆరు హామీల అమలు, బీసీ రిజర్వేషన్ల పెంపుపై ప్రధానంగా దృష్టి**

**-నిరుద్యోగులు, రైతులు, మహిళల సమస్యల పరిష్కారమే లక్ష్యం**



2

## నటుడు విజయ్ టీవీకే గుర్తింపు పొందిన పార్టీ కాదు: కేంద్ర ఎన్నికల సంఘం

**-కరూర్ తొక్కిసలాట ఘటనలో 41 మంది మృతి**

**-టీవీకే పార్టీ గుర్తింపు రద్దు చేయాలని ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు**

**-గుర్తింపు లేనందున హెూదా రద్దు అభ్యర్థన నిలబడదని కోర్టుకు తెలిపిన ఈసీ**

2

తమిళ నటుడు విజయ్‌కు చెందిన టీవీకే గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ కాదని కేంద్ర ఎన్నికల సంఘం హైకోర్టు ధర్మాసనానికి నివేదించింది. కరూర్‌లో విజయ్ ప్రచార సభలో తొక్కిసలాట జరిగి 41 మంది మృతి చెందడం దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ నేపథ్యంలో విజయ్ పార్టీ గుర్తింపును రద్దు చేయడంతో పాటు రాజకీయ పార్టీల ప్రచార సభల్లో మహిళలు, చిన్నారులు పాల్గొనకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మద్రాస్ హైకోర్టులో పలు ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలయ్యాయి.వీటిని సీజే జస్టిస్ ఎంఎం శ్రీవాస్తవ, జస్టిస్ జీ అరుల్ మురుగన్‌ల ధర్మాసనం విచారించింది. ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది నిరంజన్ రాజగోపాల్




కోర్టులో వాదనలు వినిపించారు. టీవీకే పార్టీకి గుర్తింపు లేనందున ఆ పార్టీకి ఆ హెూదా రద్దు చేయాలనే అభ్యర్థన నిలబడదని కోర్టుకు తెలిపారు.మరోవైపు, కరూర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించి సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉన్న పిటిషన్లు మినహా ఈ కేసుల విచారణకు ఒక ధర్మాసనాన్ని ఏర్పాటు చేసేందుకు వీలుగా వాటన్నింటినీ హైకోర్టు పాలనా వ్యవహారాల విభాగం ముందు ఉంచాలని రిజిస్ట్రీని ఆదేశించింది.

## పరకామణి చోరీ కేసు

## టీటీడీ ఈవోపై హైకోర్టు సీరియస్

**-తిరుమల పరకామణి చోరీ కేసుపై హైకోర్టులో విచారణ**

**-కౌంటర్ దాఖలు చేయకపోవడంతో ఈవోపై ఆగ్రహం**

**-ఈ నెల 27న వ్యక్తిగతంగా హాజరుకావాలంటూ ఈవోకు ఆదేశం**



2

# మైనింగ్ లీజుల్లో వడ్డెర కులస్తులకు 15 శాతం రిజర్వేషన్లు

**ఉచిత ఇసుకతో ప్రజలకే ప్రయోజనం దక్కాలి**

ఇక, ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానం ద్వారా ప్రజలందరికీ ప్రయోజనం కలగాలని సీఎం స్పష్టం చేశారు. దీనికి అనుగుణంగా ఉచిత ఇసుక సరఫరాను సమర్థవంతంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వ్యవస్థలో ఉన్న లోపాలను వినియోగించుకుని దుర్వినియోగం చేసే అవకాశం లేకుండా నిబంధనలు కఠినంగా అమలు చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈ సీజన్ కోసం 66.5 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను నిల్వ చేశామని... ప్రస్తుతం అన్ని స్టాక్ పాయింట్లలోనూ 43 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

దీనిపై సీఎం స్పందిస్తూ చిట్టచివరి వ్యక్తికీ ప్రయోజనం దక్కేలా ఇసుక లభ్యత జరగాలని అన్నారు. ఇసుక లోడింగ్ తో పాటు రవాణాకు అతితక్కువ వ్యయం అయ్యేలా చూడాలని సీఎం సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ఇసుక లభ్యతపై ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల్లోని అన్ని రూట్లలో పెట్టిన సీసీ కెమెరాల నిఘాను మరింత పటిష్టం చేయాలని సీఎం సూచించారు. ఆర్టీజీఎస్ ద్వారా ఉచిత పంపిణీ విధానంపై పర్యవేక్షించాలని సీఎం అన్నారు.

**విలువ జోడింపుతోనే అదనపు ఆదాయం**

రాష్ట్రంలో లభ్యం అవుతున్న ఖనిజాల విలువపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు గనుల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఖనిజాలకు విలువ జోడింపుతోనే అదనపు ఆదాయం వస్తుందని సీఎం సూచించారు. మేజర్, మైనర్ మినరల్స్ ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.3320 కోట్ల ఆదాయార్జనను లక్ష్యంగా పెట్టుకున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. గతంతో పోలిస్తే 34 శాతం మేర అదనంగా గనుల శాఖ నుంచి ఆదాయం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. మాంగనీస్ లాంటి మేజర్ ఖనిజాల ఉత్పత్తిలో 72 శాతానికి పైగా ఆదాయం వస్తోందని వివరించారు.

దీనిపై స్పందించిన సీఎం ఏపీలో ఉన్న మినరల్ వెల్త్ విలువను అంచనా వేయాలని సూచించారు. ఒడిశా లాంటి రాష్ట్రాల్లో వాల్యూ ఎడిషన్ ద్వారా ఎక్కువగా ఆదాయాన్ని పొందుతున్నారని.. రూ.50 వేల కోట్ల ఆదాయం ఖనిజాల నుంచే వస్తోందని సీఎం తెలిపారు. ఏపీలోనూ అందుకు తగిన విజన్ ప్లాన్ తయారు చేసి విలువ జోడిస్తే రూ.20-30 వేల కోట్ల ఆదాయాన్ని ఆర్జించే అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. పెండింగ్ లో ఉన్న 6500 దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేయాలని ఆదేశించారు.

రాష్ట్రంలో గనుల తవ్వకాలకు సంబంధించి శాటిలైట్ చిత్రాలు, డ్రోన్ ఆధారిత టెక్నాలజీతో విశ్లేషించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఇచ్చిన పర్మిట్లు, జరిగిన తవ్వకాలు ఎంత అనేది ఎప్పటికప్పుడు విశ్లేషించాలన్నారు. అనలటిక్స్ ను వినియోగించుకుని జరిగిన తవ్వకాలను అంచనా వేయాలన్నారు. బీచ్ శాండ్ మినరల్స్ లాంటి భార ఖనిజాల మైనింగ్ తో పాటు విలువ జోడింపు ద్వారా అధిక ఆదాయం సాధించేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. అలాగే కడపలో నిర్మించనున్న స్టీల్ ప్లాంట్ కు ముడి ఇనుము ఖనిజం సరఫరా పై కూడా అధ్యయనం చేయాలని సూచించారు.

ఈ సమీక్షకు గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఆ శాఖ ఉన్నతాధికారులు ముఖేష్ కుమార్ మీనా, ప్రవీణ్ కుమార్, ఆర్టీజీఎస్ అధికారులు హాజరయ్యారు.

# ప్రజల్లోకి కవిత...

తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మరోసారి ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని, ప్రభుత్వ హామీల అమలుపై దృష్టి సారించే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా 'జాగృతి జనయాత్ర' చేపట్టనున్నారు. ఈ నెల 25వ తేదీ నుంచి ఈ యాత్ర ప్రారంభం కానున్నట్లు జాగృతి నాయకులు అధికారికంగా వెల్లడించారు.

ఈ యాత్రకు సంబంధించిన కార్యాచరణపై చర్చించేందుకు శుక్రవారం రంగారెడ్డి జిల్లా జాగృతి విస్తృత స్థాయి సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ భేటీకి రాష్ట్ర నాయకులు కోల శ్రీనివాస్, నరేష్, అర్చన సేమపతి హాజరయ్యారు. యాత్రను విజయవంతం చేసేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై జిల్లా ముఖ్య నాయకులతో వీరు సమీక్ష నిర్వహించారు.సామాజిక తెలంగాణ సాధన, బీసీ రిజర్వేషన్ల పెంపు, ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీల అమలు వంటి ప్రధాన డిమాండ్లతో కవిత ప్రజల ముందుకు వెళ్లనున్నారని నాయకులు తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలతో మమేకమవుతూ... నిరుద్యోగులు, రైతులు, మహిళలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ఈ యాత్ర ముఖ్య ఉద్దేశమని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా మహిళా అధ్యక్షురాలు బండారి లావణ్యతో పాటు రాష్ట్ర స్థాయి నేతలు ముస్తఫా, రామకోటి, రాము యాదవ్, నవీన్ గౌడ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న సాక్షిగా నీచ రాజకీయాలు చేశారు:

ఉజ్జయిని, వారణాసి కారిడార్ల అభివృద్ధిపై చూపుతున్న శ్రద్ధ శ్రీశైలం మల్లన్న కారిడార్‌పై ఎందుకు లేదని నిలదీశారు. శ్రీశైలం కారిడార్ నిర్మాణానికి కేంద్రం నుంచి అనుమతులు ఇవ్వడానికి ఎందుకు మనసు రావడం లేదని, ఇది మల్లన్నకు చేస్తున్న ద్రోహం కాదా? అని అన్నారు.

రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణంపై కూడా షర్మిల పలు ప్రశ్నలు లేవనెత్తారు. 11 ఏళ్ల క్రితం తిరుపతిలో చెప్పిన పాత పిట్టకథనే ప్రధాని మళ్లీ చెప్పారని విమర్శించారు. ఢిల్లీకి, రాష్ట్ర రాజధానికి లింక్ పెట్టారని, కానీ అరకొర అప్పులు ఇస్తే అమరావతి ఢిల్లీతో ఎలా పోటీ పడుతుందని ప్రశ్నించారు. కేవలం అప్పులకు హామీలు ఇచ్చినంత మాత్రాన రాష్ట్రం ప్రగతి పథంలో పరుగులు పెడుతుందా? అని నిలదీశారు. రాజధానికి లక్ష కోట్ల అప్పులు తెస్తే రాష్ట్ర ముఖచిత్రం ఎలా మారుతుందని, ప్రగతి ద్వారాలు ఎలా తెరుచుకుంటాయని ఆమె అన్నారు.

# మా ఈఎన్ టి హాస్పిటల్ మరియు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిభిరం నిర్వహణ

రాయికోడ్ 16అక్టోబర్)

రాయికోడ్ మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలల్లో హైదరాబాద్‌లోని మా ఈఎన్ టి హాస్పిటల్ మరియు రోటరీ క్లబ్ సంయుక్త వారి ఆధ్వర్యంలో గురువారం నాడు ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మా ఈఎన్ టి హాస్పిటల్ వ్యవస్థాపకులు చైర్‌పర్సన్ డాక్టర్ సునీత,మరియు డాక్టర్ సాహితి పాల్గొని విద్యార్థులకు చెవి, ముక్కు, గొంతు(ఈఎన్ టి) పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులలో ఆరోగ్యం అవగాహన కల్పిస్తూ,వ్యక్తిగత పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది, పిల్లల ఆరోగ్య పరిరక్షణకు మరియు విద్యార్థుల ప్రోత్సాహానికి ఇలాంటి సత్కార్యక్రమం నిర్వహించిన మా ఈఎన్ టి హాస్పిటల్ మరియు రోటరీ క్లబ్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్, మరియు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాస్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు మదుపతి, సయ్యద్ ఖైరత్ అలీ, మదుపతి శ్రవణ్ కుమార్, సంగీత, బి.శోభా రాణి,హల్లి సుకన్య,కె.నత్రాజ్, జి.రాములు, అల్లాపూర్ సునీతా దేవి,అపర్ణ మంగరాజు,నాగరాణి పడిగెల, జి.వినోద,బరోర్ సునంద, కోనప్పగారి ఆనంద్ రావు,మదపాటి కోటేశ్వర్,కె.శివలక్ష్మి,అయ్యం ప్రథిభ, కోతగాడి జ్యోతి,ప్రాథమిక పాఠశాల సిబ్బంది తులసి, సల్మా, జి.శ్రావణి, బి.శోభా తదితరులు పాల్గొన్నారు



# టీటీడీ ఈవోపై హైకోర్టు సీరియస్

తిరుమల పరకామణిలో జరిగిన భారీ చోరీ కేసుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీవ్రంగా స్పందించింది. ఈ వ్యవహారంలో ఇప్పటివరకు కౌంటర్ దాఖలు చేయకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన న్యాయస్థానం, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కార్యనిర్వహణాధికారి (ఈవో) వ్యక్తిగతంగా హాజరు కావాలని కఠిన ఆదేశాలు జారీ చేసింది.శుక్రవారం ఈ కేసు విచారణ సందర్భంగా, టీటీడీ అధికారుల తీరుపై న్యాయమూర్తి అసహనం ప్రదర్శించారు. కౌంటర్ దాఖలు చేయడంలో జాప్యంపై ప్రశ్నించారు. ఈ నెల 27న జరిగే తదుపరి విచారణకు ఈవో కచ్చితంగా హాజరుకావాలని, లేనిపక్షంలో రూ. 20 వేల జరిమానా విధించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కౌంటర్ దాఖలు చేసేందుకు గడువు కావాలని టీటీడీ తరఫు న్యాయవాది కోరడంతో, కోర్టు ఈ విచారణను ఈ నెల 27వ తేదీకి వాయిదా వేసింది.కోర్టు ఆదేశాల మేరకు ఈ కేసును దర్యాప్తు చేస్తున్న సీఐడీ అధికారులు, ఇప్పటికే తిరుమల పరకామణిలోని కీలక దస్త్రాలను స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తునకు సంబంధించిన ప్రాథమిక నివేదికను, సీజ్ చేసిన ఫైళ్లను శుక్రవారం కోర్టుకు సమర్పించారు.గతంలో రవికుమార్ అనే ఉద్యోగి పరకామణిలో భారీగా అవకతవకలకు పాల్పడినట్లు 2023లో ఆరోపణలు వచ్చాయి. అయితే, అప్పటి వైసీపీ ప్రభుత్వ హయాంలో టీటీడీ అధికారులు ఈ అంశంపై పూర్తిస్థాయి విచారణ జరపకుండా లోకాయుక్త ద్వారా రాజీ కుదిర్చారని ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో, శ్రీనివాసులు అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడంతో న్యాయస్థానం ఈ కేసును సీరియస్‌గా తీసుకుని విచారణ జరుపుతోంది

# నూతన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

నారాయణఖేడ్)

ఎస్ డి ఎఫ్ నిధుల ద్వారా 60 లక్షల రూపాయలతో నూతన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను మంజూరు చేయించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శంకరంపేట మండల కేంద్రంలో 1.100 కేవి ట్రాన్స్ ఫారమ్ 2. మూసాపేట్ గ్రామంలో 100 కేవి మరియు 25 కేవి 2 ట్రాన్స్ ఫారమ్లు,3. మాడ్చాట్ పల్లి 25 కేవి 2 ట్రాన్స్ ఫారమ్లు,4.ఎం లక్ష్మాపూర్ 25 కేవి ట్రాన్స్ ఫారమ్లు,5.కోళ్లపల్లి డి టి అర్ 1మరియు 6. దానం పల్లి డి టి అర్ 1, 7.టెంకాటి డి టి అర్ 1,ట్రాన్స్ ఫారమ్ ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఎక్కడికక్కడ విద్యుత్తు సమస్యలు ఉన్న వాటిని పట్టించుకోలేదు చిన్న చిన్న సమస్యలు ఉన్న ఆ సమస్యలను పరిష్కారం చేయకుండా ఈరోజు ఆ చిన్న చిన్న సమస్యలే పెద్ద సమస్యలుగా మారి మొత్తం విద్యుత్ లైన్లనే మార్చు చేయాల్సి వచ్చిందని ఎమ్మెల్యే అన్నారు పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను అందిస్తున్నామని అందించడమే కాకుండా ఎక్కడా కూడా ఈ గ్రామంలోనైనా కూడా విద్యుత్ సరఫరా కొంత రాయం లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఎక్కడైనా సమస్య ఏర్పడితే వెంటనే మట్టి సమస్యను గమనించి వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.అలాగే ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే తో మాట్లాడుతూ మాకు ఎన్నో సంవత్సరాల నుండి విద్యుత్తు సమస్య ఉండేదని మా యొక్క సమస్యను మీ దృష్టికి తీసుకొని రాగానే వెంటనే స్పందించి మా యొక్క బాధలను గమనించి ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేసినందుకు ఎమ్మెల్యే కి గ్రామ ప్రజలు మరియు పెద్దలు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సమష్టి కృషితోనే వెట్టిచాకిరి వ్యవస్థ నిర్మూలన. జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు. అధికారులసమావేశంలో వెల్లడి.

మనుబోలు. 17.10.2025.(గరుడ దాత్రి) కలెక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో వెట్టి చాకిరి కార్మికుల నిర్మూలన కోసం ఏర్పడిన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.గత సమావేశంలో వెట్టిచాకిరి నిర్మూలన కోసం తీసుకున్న చర్యలు, వెట్టిచాకిరి కార్మికులకు కల్పించాల్సిన ఉపాధి, పునరావాస కల్పనకు తీసుకున్న చర్యలను డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ సిహెచ్ విజయ్‌కుమారరెడ్డి కమిటీసభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో ఇటుకబట్టీలు, పరిశ్రమలు, వ్యాపార దుకాణాలు, రొయ్యలు, చేపల గుంటలు, రైసుమిల్లులు, హోటళ్ల మొదల్కెన ప్రదేశాల్లో కమిటీ సభ్యులు ఆకస్మిక తనిఖీలు చేసి వెట్టిచాకిరి బాధితులను గుర్తించాలని, వారికి మెరుగైన ఉపాధి,



సంక్షేమం అందించేందుకు సత్వర చర్యలు చేపట్టాలన్నారు. కనీస వేతనం చెల్లించకపోవడమే కాకుండా శారీరక శ్రమను దోచుకోవడం, ఆర్థిక స్వేచ్ఛను హరించడం, బందీలుగా పనిచేయించడం వెట్టిచాకిరి కిందకు వస్తాయన్నారు. వెట్టి చాకిరి వ్యవస్థలోని కార్మికులను గుర్తించడంలో అధికారులు ముఖ్య పాత్ర పోషించాలన్నారు. వెట్టిచాకిరి బాధితులను గుర్తించడం తదుపరి తీసుకోవలసిన చర్యలు గురించి సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. వెట్టి చాకిరి కార్మికులను గుర్తించి వారికి పునరావాసం కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. చట్టప్రకారం సంబంధిత యాజమాన్యాలపై చర్యలుంటాయన్నారు. జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసి వెట్టిచాకిరి నుంచి బాలలను, కార్మికులను విముక్తి చేసే మంచి కార్యక్రమంలో మానవతాదృక్పథంతో తమవంతు కృషి చేయాలని కోరారు. వెట్టిచాకిరి నుంచి విముక్తి పొందిన బాలురకు ఒక సర్టిఫికెట్ అందించి పునరావాసం కల్పించేందుకు ప్రభుత్వాలు తోడ్పాటు అందిస్తాయని, అనేక సంక్షేమ పథకాలు వున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సోషల్‌వెల్ఫేర్ డిడి శోభారాణి, డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ సుజాత, డిఆర్‌డిఏ పిడి నాగరాజకుమారి, ఎల్డిఎం మణి శేఖర్, డిఈవో బాలాజీ రావు,ఐటిడిఏ పివో మల్లికార్జున్‌రెడ్డి, ఆత్మకూరు ఆర్డీవో పావని, ఎఎస్ఐ వై.శ్రీహరి, కమిటీ సభ్యులు బషీర్, సుదర్శన్, దాసరి పోలయ్య, సత్యవతమ్మ, పాపయ్య తదితరులు పాల్గొన్నారు

# తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన టిటిడి జేఈవో

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు నవంబరు 17 నుండి 25వ తేదీ వరకు జరుగనున్న నేపథ్యంలో ఏర్పాట్లను టిటిడి అధికారులతో కలిసి శుక్రవారం టిటిడి జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం పరిశీలించారు. ఈ సందర్భంగా జెఈవో మాట్లాడుతూ, టిటిడి ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ ఆదేశాల మేరకు అమ్మవారి బ్రహ్మోత్సవాలకు నవంబర్ 15 లోపు ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భక్తుల రద్దీ నేపథ్యంలో ముందస్తుగా విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. చలువపందిళ్లు, రంగోలీలు, క్యూలైన్లు, బారికేడ్లు తదితర ఇంజినీరింగ్ పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఆలయం, పరిసర ప్రాంతాల్లో విద్యుత్ అలంకరణలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. వాహనసేవల్లో పాల్గొనే ఇతర



రాష్ట్రాల కళాబృందాల జాబితాను సిద్ధం చేయాలన్నారు. శుక్రవారపు తోటలో పుష్పప్రదర్శనశాలతోపాటు ఆకట్టుకునేలా పుష్పాలంకరణలు చేపట్టాలన్నారు. భక్తుల రద్దీని ముందుగా అంచనా వేసి అన్నప్రసాదాలను తయారు చేసుకోవాలన్నారు. భక్తులకు సరిపడా తాత్కాలిక, మొబైల్ మరుగుదొడ్లను అందుబాటులో ఉంచాలని, మెరుగ్గా పారిశుద్ధ్యం ఉండాలని జెఈవో సూచించారు. భక్తులకు వైద్యసేవలు అందించేందుకు వైద్యులు, పారామెడికల్ సిబ్బందితోపాటు అంబులెన్సులు, మందులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. టీటీడీ నిఘా, భద్రతా అధికారులు స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకుని పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. పంచమితీర్థం రోజున భక్తుల రద్దీని క్రమబద్ధీకరించేందుకు, పారిశుద్ధ్యం పనులకు అదనపు సిబ్బందిని నియమించుకోవాలన్నారు.పంచమితీర్థం రోజున విశేషంగా వచ్చే భక్తుల వాహనాల పార్కింగ్ కోసం పూడి రోడ్డు, మార్కెట్ యార్డ్ ప్రాంతాల్లో స్థలాలను సిద్ధం చేయాలన్నారు. అదే విధంగా భక్తులు సేదతీరేందుకు నవజీవన్ కంటి ఆసుపత్రి, హైస్కూలు, పూడి వద్ద జర్మన్ షెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. పుష్కరిణిలోకి వెళ్లేందుకు, తిరిగి వెలుపలికి వచ్చేందుకు తగిన విధంగా గేట్లు ఏర్పాటు చేయాలన్నారు. టిటిడి జేఈవో అధికారులతో కలిసి పద్మసరోవరం, నాలుగు మాడ వీధులు, తోళ్ళప్ప గార్డెన్స్, ఫ్రైడే గార్డెన్స్, ఎగ్జిబిషన్ ప్రాంతం, ఉద్యానవన ప్రదర్శన శాల, జిల్లా పరిషత్ హైస్కూల్, పూడి హోల్డింగ్ పాయింట్, నవజీవన్ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సమావేశంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ హరీంద్రనాథ్, శ్రీ సెల్వం, ఎస్.ఈలు శ్రీ వేంకటేశ్వర్లు, శ్రీ జగదీశ్వర్ రెడ్డి, గార్డెన్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ శ్రీనివాసులు, అడిషనల్ హెల్త్ ఆఫీసర్ శ్రీ సునీల్, సీఎంవో శ్రీమతి నర్మద, ఏవీఎస్వో శ్రీ రాధాకృష్ణ , అర్చకులు శ్రీ బాబు స్వామి, తదితర అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కాణిపాకం వరసిద్ధిని సేవలో సినీ సంగీత దర్శక రాలు ఎం ఎం శ్రీలేఖ

కాణిపాకం అక్టోబర్ 17 ( గరుడ దాత్రి న్యూస్) సినీ సంగీత దర్శకురాలు గాయని ఎంఎం శ్రీలేఖ శుక్రవారం కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకున్నారు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం అందజేసిన దేవస్థానం ఈ.వో శ్రీ పెంచల కిషోర్ ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# కాణిపాకం వరసిద్ధి సేవలో చీపురుపల్లి ఎమ్మెల్యే కళా వెంకట్రావు

కాణిపాకం అక్టోబర్ 17 ( గరుడ ధాత్రి న్యూస్) విజయనగరం చీపురుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు కళా వెంకట్రావు శుక్రవారం కుటుంబ సమేతంగా కానిపాకం వరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకున్నారు,వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో శ్రీ పెంచల కిషోర్ ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు ఉన్నారు.

# కనువిందు చేస్తున్న దుముకురాళ్ల జలపాతం.

## -ఎట్టకేలకు దుముకురాళ్ల జలపాతం అభివృద్ధికి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం.

## -ప్రమాదాలు నివారణ చర్యలు అవశ్యం.

బైరెడ్డిపల్లి గరుడదాత్రి అక్టోబర్17
బైరెడ్డిపల్లి మండలంలోని కైగల్ నందుకల ప్రముఖ పర్యాటక కేంద్రం దుముకురాళ్ల జలపాతం నేడు కురుస్తున్న వర్షాలు కు జలపాతం ఉరుకులు వేస్తూ పరవళ్లు తొక్కుతూ ఎత్తైన ప్రాంతం నుండి జలపాతం ధూకడం పర్యాటకులకు కనువిందు చేస్తున్నాయి.ఈ జలపాతం వద్ద పర్యాటకులకు ఎలాంది ప్రమాదాలు చోటుచేసుకుండ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. పలమనేరు మండలంలోని కళ్యాణరేవు జలపాతం వద్ద గురువారం ఒక యువకుడు గల్లంతు అయిన సంఘటన చోటుచేసుకున్నది.ఈ నేపథ్యంలో కైగల్ దుముకురాళ్ల జలపాతం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నది.ఈ ప్రాంతము కు నెలకొన్న రహదారి ఇటివలన కురిసిన వర్షాలకు దెబ్బతిని పర్యాటకులకు ,వాహనాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు దీనితో స్పందించిన మండల టి.డి.పి. అధ్యక్షుడు కిషోర్ గౌడు ఈ రహదారి .పై తాత్కాలికంగా మట్టి రోడ్డు రోడ్డు ఏర్పాటు కోసం జేసిబి యంత్రాలు,ట్రాక్టర్ల ఉపయోగించి గుంతలబారి నుండి పర్యాటకులకు,వాహనాలు కు ఉపశమనంకల్పించారు. దీనికితోడు జిల్లా పర్యాటక శాఖ అధికారి సుకుమార్ గురువారం క్షేత్రస్థాయి పర్యటన చేపట్టి దుముకురాళ్ల జలపాతం వద్ద చేపట్టాల్సిన అభువృద్ధి పనుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుముకురాళ్ల జలపాతం అభివృద్ధి ప్రణాళిక ను ప్రభుత్వం ఆమోదించినది త్వరలో టెండర్లు ప్రక్రియ పూర్తి ఐ పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. జలపాతం వద్ద ఇనుప రాడ్ లు ఏర్పాటు,సుడిగుండం వద్ద ఇనుప కంచె ఏర్పాటుచేస్తే ప్రమాదాలు జరగకుండా ఉంటుంది.పర్యాటకులు శనివారం,ఆదివారం, సెలవు దినం లు అధికంగా మూడు రాష్టాల నుండి తరలివచ్చి సెదతీరుతారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రమాద నివారణ చర్యలు చేపట్టేలా మండల తెలుగుదేశం నాయకులు



పలమనేరు ఎం.ఎల్.ఏ. అమరనాథరెడ్డి దృష్టి తీసుకెళ్లి అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు

# ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యాల సాధనలో భాగస్వాములు అవుదాం.

**- ప్రభుత్వ విప్, కాడ సలహా మండలి పొలిటికల్ చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్.**

**- సీఎం చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల చిత్రపటాలకు పాలాభిషేకం.**

కుప్పం,అక్టోబర్ 17 (గరుడ ధాత్రి న్యూస్): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్దేశిత లక్ష్యాల సాధనకు మనమందరం భాగస్వాములు అవుదామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ సలహా మండలి పొలిటికల్ చైర్మన్, కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం ఉదయం కుప్పంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీల వర్గీకరణ మరియు పదోన్నతులు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ, ఇది మంచి ప్రభుత్వం అన్నారు. మీ అందరితోపాటు మీ బిడ్డలందరూ బాగుండాలని అందరికీ లాభం చేకూరాలనే విధంగా పాలన కొనసాగుతున్నదన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించే లక్ష్యాల సాధనలో మనమందరం భాగస్వాములు అవుతామని పిలుపునిచ్చారు. కుప్పం నియోజకవర్గంలోని అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు అందరికీ ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ చైర్మన్, కుప్పం టిడిపి ఇన్చార్జ్ పి. ఎస్. మునిరత్నం, పలమనేర్ కుప్పం మదనపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ బి.ఆర్. సురేష్ బాబు, కడా సలహా మండలి సభ్యులు రాజ్





కుమార్, కుప్పం అర్బన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సర్వీస్ రోడ్ల పక్కనే ఉన్న సైడ్ కాలవలు పూర్తిచేసి, చెరువు కాలువలకు లింక్ చేయండి.

**లేదంటే... పంట పొలాల్లోకి పోయి వరి నాట్లు మునిగిపోతాయి... రైతులు ఆవేదన**

తొట్టం బేడు అక్టోబర్ 17 (గరుడ దాత్రీ న్యూస్): శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టం బేడు మండల పరిధిలో పోతున్న నాయుడుపేట, టు పూతలపట్టు హైవే రోడ్డు ఆయా గ్రామాల దగ్గర పోతున్న సర్వీస్ రోడ్డు పక్కనే సైడ్ కాలవలు కట్టారు కానీ, పెద్ద కన్నలి నుంచి,పొయ్య కొత్తూరు దాకా సర్వీస్ రోడ్లు పక్కనే ఉన్న సైడ్ కాలవలో చెంబేడు కాలవకు లింకు చేయకుండా అక్కడక్కడ గ్రామాల దగ్గర రెండు రోజుల కురుస్తున్న భారీ వర్షాలకు పంట పొలాల్లోకి పోయి వరి నాట్లు మునిగిపోతాయని చెప్పినా కూడా, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని, ఆయా గ్రామాల ప్రజలు, రైతులు, ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా సంబంధిత అధికార లు స్పందించి సైడు కాలవలు పూర్తిచేసి చెంబేడు కాలువకు లింక్ చేయాలని ఆయా గ్రామాల ప్రజలు, రైతులు, కోరుతున్నారు,





# జిఎస్టి సడలింపుతో పేద, మధ్యతరగతి వారికి పలు లాభాలు.

## - ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం.

కుప్పం,అక్టోబర్ 17(గరుడ ధాత్రి న్యూస్): కూటమి ప్రభుత్వం జీఎస్టీని సవరించడం వల్ల పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఎంతో లాభదాయకమని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ చైర్మన్ ,కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పి.ఎస్. మునిరత్నం అన్నారు. కుప్పం మున్సిపల్ పరిధిలోని 20వ వార్డులో జీఎస్టీ పై రూపొందించిన కరపత్రాన్ని ఇంటింటా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీఎస్టీ సవరణ వల్ల ప్రయోజనాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కుప్పం అర్బన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, కడా సలహా మండలి సభ్యులు రాజ్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్. సత్యేంద్ర శేఖర్, మున్సిపల్ చైర్మన్ సెల్వ రాజు, మున్సిపల్ కౌన్సిలర్లు సురేష్, సోమశేఖర్, టిడిపి నాయకులు దామోదరం నాయుడు, కె.కన్నన్,ఉమాపతి, జాకీర్, శ్రీనివాసులు, వేణుగోపాల్, శ్రీధర్, నరసింహులు, మంజునాథ్ కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో...

# మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి,

ఏర్పేడు అక్టోబర్ 17 (గరుడ దాత్రీ న్యూస్): శ్రీకాళహస్తి నియోజకవర్గం, ఏర్పేడు మండలం, ఇసుకతాగేలీ ఎంపీటీసీ ముని రెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేబియ్యపు మధుసూదన్ రెడ్డి, పాల్గొని, వారి దంపతులను ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండలం అధ్యక్షుడు కునాటి రమణయ్య యాదవ్, సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మాధవమాల సర్పంచ్ కరీముల్లా, పాతవిరాపురం సర్పంచ్ గురవారెడ్డి,పార్టీ ఉపాధ్యక్షులు రాజారెడ్డి,లోకనాథ్ రెడ్డి, పెరుమాళ్,జల్లి ప్రసాద్, మునిరత్నం నాయుడు,ప్రభు,కోబాకు సర్పంచ్ చంగల్రాయులు,ఏ లోకేష్ యాదవ్, భాస్కర్ రెడ్డి, మహేష్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.



# పారిశుధ్య కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ

వీకోట గరుడదాత్రి న్యూస్ అక్టోబర్ 17
వీకోట గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు కె ఆర్ ఏన్ కుటుంబ సభ్యులు నిత్యవసర వస్తువులను అందజేశారు. దసరా పండుగను పురస్కరించుకొని శబరిష్ 40 మంది కార్మికులకు దీపావళి పండుగకు అవసరమైన బియ్యం, నూనె, ఇతర వస్తు సామాగ్రిని, బాణాసంచా గిఫ్ట్ ప్యాక్ ను పంపిణీ చేశారు. తన తండ్రి శ్రీనివాసులు హయాం నుండి పారిశుద్ధ కార్మికులతో అవినాభావ సంబంధం ఉందని పేర్కొన్నాడు. ఈ పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలమనేరు మాజీ ఏఎంసీ చైర్మన్ రామ చంద్ర నాయుడు , క్లస్టర్ ఇంచార్జ్ రాంబాబు, సతీష్ నాయుడు, ఎల్ఐసి రాము, ధీరజ్, ఉదయ్ కుమార్, చౌడప్ప, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు



# స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పణ..

శ్రీకాళహస్తి అక్టోబర్, 17 (గరుడ దాత్రీ న్యూస్): శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం, స్వామి అమ్మవార్లకు దీపావళి పండుగ సందర్భంగా చెన్నై అపోలో గ్రూప్ ఆఫ్ హాస్పిటల్ చైర్మన్ సి.ప్రతాప్ రెడ్డి, స్వామి, అమ్మవార్ల అలంకరణకు పట్టు వస్త్రాలను డాక్టర్ ప్రమీలమ్మ ద్వారా ఈవో బాపిరెడ్డికి అందజేస్తారు, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో బాపిరెడ్డి, డాక్టర్ ప్రమీలమ్మ దంపతులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మురళీధర్ రెడ్డి, ప్రోటోకాల్ ఏఈఓ మోహన్ పాల్గొన్నారు.



# ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో ప్రత్యేక పూజలు

: కార్వేటినగరం (గరుడ దాత్రి): కార్వేటినగరంలో వెలసిన ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలు పెరుగు తేనె హరిద్రవం చందనం పసుపు తో కూడిన అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రవి యాదవ్, ప్రధాన కార్యదర్శి గౌతమ్ రాజు, ఉపాధ్యక్షులు రవి రెడ్డి, కోశాధికారి లక్ష్మీపతి మొదలియార్, ఉప కోశాధికారి సాయి రాయల్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# ఘనంగా దసరా ఆయుధ పూజలివేడుకలు.

బైరెడ్డిపల్లి గరుడదాత్రి అక్టోబర్17
మండల కేంద్రమైన బైరెడ్డిపల్లి లోని విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయం నందు శుక్రవారం దసరా ఆయుధ పూజ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పురోహితులు మురళీధరాచార్యులు పుణ్యాహవచనం, వాహన పూజ, వాస్తుపూజ చేసి, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లకు దృష్టి దోష వివృత్తర్థం కూష్మాండ, నారికేల, జంబీరా, ఫలాలతో వాస్తు పూజ నిర్వహించారు. అనంతరం లక్ష్మీ పూజ చేశారు. ఏఈ ప్రసాద్ సిబ్బందికి, విద్యుత్ వినియోగదారులందరికి స్వీట్లు, తాంబూలాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమమునకు విద్యుత్ సిబ్బంది, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్.. ఎంఎస్పి నేతలు నిరసన

రామకుప్పం అక్టోబర్ 17 గరుడ దాత్రి న్యూస్ ఢిల్లీలో చీఫ్ జస్టిస్ పై జరిగిన దాడిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్పీ నేతలు ర్యాలీ నిర్వహించారు శుక్రవారం రామగుప్పం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నేతలు బజారు వీధి గుండా ర్యాలీ నిర్వహించారు చీఫ్ జస్టిస్ పై దాడికి పాల్పడిన వారిని వెంటనే శిక్షించి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు అనంతరం తాసిల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు అనంతరం తాసిల్దారుకు వినతి పత్రాన్ని అందించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేతలు ఎం ఎస్ పి నేతలు తదితరులు పాల్గొన్నారు



# హంద్రీనీవా జలాలతో నిండుతున్న చెరువులు.

## - ఆనందం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు, ప్రజలు.

## - సీఎం చంద్రబాబు అపర భగీరథుడని టిడిపి నేతల ప్రచారం.



కుప్పం,అక్టోబర్ 17(గరుడ ధాత్రి న్యూస్): కుప్పం నియోజకవర్గంలోని ప్రధాన చెరువులన్నీ హంద్రీనీవా జలాలతో నిండుతున్నది. నెల రోజుల క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం మున్సిపల్ పరిధిలోని పరమసముద్రం చెరువు వద్ద కృష్ణమ్మకు జల హారతి ఇచ్చిన విషయం తెలిసిందే. ఆనాటి నుండి కృష్ణమ్మ జలాలు ఒక్కొక్క చేరువు నిండుకొంటూ వస్తున్నది. ప్రధానంగా కుప్పం నియోజకవర్గంలో అతిపెద్ద చెరువులలో కొన్ని చెరువులు ఇప్పటికే కృష్ణమ్మ జలాలతో నిండిపోయాయి. పరమ సముద్రం చెరువు నిండిపోయి మరవ పారింది. కుప్పం సమీపంలోని వీరపనాయిని చెరువు కూడా నిండుతూ వస్తున్నది. అలాగే కుప్పం పట్టణానికి జీవనాడిగా నిలుస్తున్న చలవాయి కొత్తపల్లి చెరువు కూడా నిండుతూ వస్తున్నది. దీంతో రైతులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరో ప్రక్కన కుప్పం నియోజకవర్గ పరిధిలోని తెలుగుదేశం పార్టీ యంత్రాంగం హంద్రీనీవా జలాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేసి కుప్పంకు తీసుకు వచ్చారని విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మరో పక్కన ఇటీవల కురుస్తున్న వర్షాలకు పాలారు నది కూడా నీటితో ప్రవహించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# బాలికగా నాతోనే మార్పు- రండి ముందుకు:

కార్వేటి నగరం (గరుడ దాత్రి):
అంతర్జాతీయ బాలికా దినోత్సవం అక్టోబర్ 27 సందర్భంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో కర్వేటినగరం నందు ఐసిడిఎస్ ప్రాజెక్టు కర్వేటినగరం వారి పరిధిలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా బాలికల హక్కులు , చదువుకోవాల్సిన ఆవశ్యకత, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడం, సమాజంలో ఉండవలసిన తీరు, బాల్యవివాహాలు చేసుకోకుండా వారి భవిష్యత్తు బంగారు బాట కావడానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్ చక్కగా వివరించారు ,అనంతరం వ్యాసరచన పోటీలు నిర్వహించి చక్కగా వారి భావాలు వ్యక్తీకరించిన వారికి బహుమతులు అందజేయడం జరిగినది. బాల్య వివాహాలు చేసుకోకుండా మరియు చదువు డిగ్రీ వరకు కొనసాగిస్తామని పిల్లలందరూ ప్రతిజ్ఞ చేశారు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మనోజ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు మర్రి శేఖర్ పోలీస్ డిపార్ట్మెంట్ హంస, రాజేంద్ర సిహెచ్ ఓ, ఎం స్ కే నాగవేణి చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ , ఐసిడిఎస్ సూపర్వైజర్ రోజారమణి అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## తొరిడి చెరువుకు గండి -వృధాగా వెళుతున్న నీరు

### ఆందోళన చెందుతున్న రైతన్నలు.



బైరెడ్డిపల్లి గరుడదాత్రి అక్టోబర్17
బైరెడ్డిపల్లి మండలంలోని గంగినేయనిపల్లి పంచాయితీకి చెందిన తోరిది చెరువు ఇటీవలన హంద్రీనీవా కాలువద్వారా కృష్ణమ్మ జలాలు తో నిండి మొరవ వెల్లింది.అంతకు మునుపే చెరువు కట్ట మొరవ వద్ద గండి పడే సూచనలు వున్నదని పత్రికల్లో ఫోటో తో సహా వార్త ప్రచురణకు నోచుకొన్నది.అధికారుల సమావేశంలో ముఖ్యమంత్రి చెరువు కట్టలు మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని ఆదేశించిన నీటి పారుదల శాఖ అధికారులు నిర్లక్ష్యం వల్ల మరమ్మత్తులు కొనసాగక పోవడం వారి పనితీరుకు ధర్పణం పడుతున్నదని రైతులు వాపోయారు. ఇకనైనా అధికారులు చెరువు గండీకి మరమ్మత్తులు చేసి రైతులు సాగు చేస్తున్న పంటలు కాపాడాలని రైతన్నలు కోరుతున్నారు.

## సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేసి, కేసు నమోదు చేయాలి...ఎమ్మార్పీఎస్ నాయకులు.



తొట్టంబేడు అక్టోబర్ 17 (గరుడ దాత్రీ న్యూస్) :ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి తాసిల్దార్ కార్యాలయం, తొట్టంబేడు తాసిల్దార్ కార్యాలయంలో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయ్ గారి మీద దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసి,వెంటనే అరెస్టు చేయాలని, కఠినంగా శిక్షించాలని తాసిల్దారులకు వినతి పత్రాన్ని అందజేసిన ఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఇర్ల.రాజా మాదిగ నిరసన చేసి డిమాండ్ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ యువసేన అధ్యక్షులు మన్నేపల్లి.ఈశ్వర్ మాదిగ, శ్రీకాళహస్తి ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు పాలూరి.వెంకటముని మాదిగ, తొట్టంబేడు మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కాపులూరు.బాలు మాదిగ, శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీకృష్ణదేవరాయల వర్ధంతి



సదుం గరుడ ధాత్రి అక్టోబర్ 17
విజయనగర సామ్రాజ్యాన్ని పరిపాలించిన చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు 490 వ వర్ధంతి శుక్రవారం సదంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి కొబ్బరికాయ కొట్టి నివాళులర్పించారు అనంతరం ఆయన దేశ ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు రాయల రాజ్యం లో ప్రజలకు ఎంతో మేలు జరిగిందని చెప్పారు ఈ కార్యక్రమంలో సదుం బలిజ సంఘం నాయకులు గట్టు రమేష్ కృష్ణమూర్తి, కటారీ రామయ్య, గణేష్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లవద్దుఅనుకుంటే రేపు మనసమాజము అమ్మలేని అనాధ



బైరెడ్డిపల్లి గరుడదాత్రి అక్టోబర్1
ఆడపిల్లవద్దుఅనుకుంటే రేపు మనసమాజము అమ్మలేని అనాధ అవుతుందని తీర్థం ఫిహెచ్ డిప్యూటీ ఆరోగ్య వైద్యాధికారిణి కాంతమ్మ పేర్కొన్నారు. శుక్రవారం అంతర్ జాతీయ బాలికాదినోత్సవం వసందర్భంగా మహిళా సంఘాల ఆధ్వర్యంలో తీర్థం గ్రామములో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెచ్.ఈ.ఓ. కాంతమ్మ మాట్లాడుతూ చిన్నవయసులో పెళ్లి(బాల్య వివాహాలు) చేసుకున్న యెడల కలుగు నష్టాలుగురించివివరించడం జరిగింది.అలాగే లింగనిర్ధరణ చట్టరీత్యానేరమని,సమాజానికి,కుటుంబానికి బాలిక ఒక ఆణి ముత్యం అని నేటి ఆడపిల్లే రేపటి అమ్మ అన్నారు.ఈకార్రమంలో వీ.ఓలీడర్ ఆదిలక్ష్మి, సురేష్ ,ఆశ , గ్రామసంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు ఆంధ్రప్రదేశ్ కి గర్వకారణం

**- తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి**
**ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ముందుచూపు**
**ఫలితమే గూగుల్ ఏఐ డేటా సెంటర్**
**గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుచేసి యువనాయకుడు నారా లోకేష్ చరిత్ర సృష్టించారు**
**డబుల్ ఇంజన్ సర్కార్ తోనే ఆంధ్రప్రదేశ్ అభివృధి సాధ్యం**




తిరుపతి/గరుడ ధాత్రి/అక్టోబర్ 17
తుడా చైర్మన్ తితిదే ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు గురువారం ప్రెస్ మీట్ ను తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్తగా గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేయడంలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ గారు కృషి చేశారని తెలిపారు. లక్షా ముప్పైముడువేల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకురావడం లో నారా లోకేష్ గారు చరిత్ర తిరగరసారని తెలిపారు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మైక్రోసాఫ్ట్ హైదరాబాదులో ఏర్పాటు చేస్తే,ఎలా అభివృద్ధి అయిందో ప్రస్తుతం మన రాష్ట్రం కూడా అదేవిధంగా ముందుకు వెళ్తుంది అని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ యువతకి ఉపాధి అవకాశాలు తీసుకురావడంతో నారా లోకేష్ గారికి యువత అంత రుణపడి ఉంటారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అన్ని విధాలుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో చంద్రబాబు నాయుడు గారి ముందుచూపు కి నిదర్శనం తెలిపారు.



## అనుచిత వ్యాఖ్యలపై ఎమ్మెల్యే పై ఫిర్యాదు చేసిన కృపా లక్ష్మి:

కార్వేటినగరం (గరుడ దాద్రి): కార్వేటినగరం ఎక్సైజ్ కార్యాలయం వద్ద కల్తీ మద్యంపై వైయస్సార్ పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు గత నాలుగు రోజుల క్రితం కార్యాలయం వద్ద కల్తిమద్యంపై గంగాధర్ నెల్లూరు వైయస్సార్ పార్టీ నియోజకవర్గ బాధ్యులు కృపా లక్ష్మి ఆధ్వర్యంలో కల్తీ మద్యంపై నిరసన తెలిపామని ప్రజలకు న్యాయం చేయాలని కోరుతూ సామరసంగా నిరసన తెలిపితే దీనిపై గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి.ఎం థామస్ అసభ్యకరంగా మాట్లాడడం వెంటనే అతనిపై కేసు నమోదు చేయాలని ట్రైనింగ్ ఎస్సై రమేష్ నాయక్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ విషయంపై రాష్ట్ర మహిళా కమిషనర్ కు, ఎస్సీ ఎస్టీ కమిషనర్ కు కమిషన్కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాలకు చెందిన మండల పార్టీ అధ్యక్షులు, ఎం పీపీలు, జడ్పిటిసిలు, సర్పంచులు ఎంపీటీసీలు, శేఖర్ రాజు, ధనంజయ వర్మ, చందు రాజు, వెంకటరత్నం, మనీ మోహన్ కుమారి, తోపిస్ ఖాన్, రవి, ధన శేఖర్ యాదవ్ , మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఘనంగా కలవగుంట త్రిషికారెడ్డి జన్మదిన వేడుకలు



తొట్టంబేడు అక్టోబర్ 17 (గరుడ దాత్రీ న్యూస్): ప్రముఖ సంఘ సేవకులు కలవగుంట భరత్ రెడ్డి కుమార్తె కలవగుంట త్రిషికారెడ్డి రెండవ జన్మదిన వేడుకలు శుక్రవారం శ్రీకాళహస్తిలో ఘనంగా నిర్వహించారు. చిన్నారి త్రిషికారెడ్డికి పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. త్రిషికారెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకోవాలని వారు కోరుకున్నారు. కలవగుంట త్రిషికారెడ్డి జన్మదినం పురస్కరించుకుని కలవగుంట భరత్ రెడ్డి మిత్ర బృందం, కలవగుంట భరత్ రెడ్డి యువసేన ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా శ్రీకాళహస్తి పట్టణంలో గల అంబలిస్వామి ఆశ్రమంలో వందలాది మంది పేదలకు అన్నదానం చేశారు. అదేవిధంగా త్రిషికారెడ్డికి అంబలి స్వామి నుంచి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ఆర్కే హైట్స్ కుటుంబ సౌజన్యంతో అన్న ప్రసాద్ వినియోగం,

కోట అక్టోబర్ 17 (గరుడ ధాత్రి న్యూస్).
కోట పట్టణంలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ కోటమ్మతల్లి అమ్మవారి ఆలయానికి మహిళలు, అయ్యప్ప స్వామి భక్తులు అధికసంఖ్యలోహాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి – లక్ష్మీ కవితమ్మ దంపతుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేకంగా పూల అలంకరణ చేసి పూజలు చేపట్టారు.. దాతల దాతృత్వంతో ప్రతీ శుక్రవారం నిర్వహిస్తున్న అన్నప్రసాద వినియోగ కార్యక్రమంలో భాగంగా ఈ శుక్రవారం కోట పట్టణంలోని ఆర్కె హైట్స్ అధినేత, హైదరాబాద్ వాస్తవ్యులు కోమారి కృష్ణ, రుక్మిణి, చిరంజీవి సాయి చరిత్, బాలయ్యా,సులోచనమ్మ ఉభయదాతలుగావ్యవహరించారు. ముందుగా వారి కుటుంబ సభ్యులు వెంపులూరు బాబురావు – లక్ష్మీ దంపతులు సమక్షంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దాతలను అమ్మవారి చీర, సారె, పసుపు, కుంకుమ, కండువాలతో ఆలయ సత్కారాన్ని అందించారు. ప్రతీ ఒక్కరు దాతలగా మారి అన్నప్రసాద వినియోగ కార్యక్రమానికి సహకారం అందించాలని శ్రీ షిరిడి సాయి అక్షయ సేవాసమితి అధ్యక్షులు అల్లం రమణయ్య కోరారు. ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిరంజన్ రెడ్డి, ఆవుల సుబ్బయ్య, వెంపులూరు బాబురావు, కంచి పన్నగసాయి, వెంగల్తూరు శరవణన్, పాలూరు బాలు, ఇప్పలపల్లి కిష్టయ్య, బల్లవోలు సుధాకర్ స్వామి, వెంకట కృష్ణయ్య, వెంకట్రావ్, ఆలయ పూజారి కొసన కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## సిపిఆర్ చికిత్సపై అవగాహన కార్యక్రమం -: ఆయుర్వేదిక్ వైద్యాధికారి దీపిక:



కార్వేటినగరం (గరుడ దాత్రి): కార్వేటి నగర్ మండలం కేఎం పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయుర్వేదిక్ వైద్య అధికారి దీపిక ఆధ్వర్యంలో సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ సి పి ఆర్ కార్డియో పల్మనరీ రీసాటిటేషన్ ద్వారా గుండె కొట్టుకోవడం నిలిచిపోయినప్పుడు ఉపయోగించే ఒక ఆత్మవసర ప్రక్రియ అని ఇది ప్రాణాలను కాపాడడానికి ముఖ్యంగా గుండెపోటు లేదా మునిగిపోవడం వంటి పరిస్థితుల్లో సహాయపడుతుందని తెలిపారు టీపీఎఫ్ ద్వారా మెదడుకు రక్తానికి పంపడం ద్వారా ప్రాణాపాయ పరిస్థితుల్లో నివారించడమే ముఖ్య ఉద్దేశం అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సునీత ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కృష్ణాపురం జలాశయంలో జనరేటర్ వద్ద ఆయుధ పూజ



: కార్వేటినగరం (గరుడ దాద్రి): కార్వేటి నగరం మండలం అమ్మపల్లి పంచాయతీలో పరిధిలో ఉన్న కృష్ణాపురం జలాశయం వద్ద శుక్రవారం ఆయుధపూజ జలాశయం అధ్యక్షులు అన్నామలై (ముని కృష్ణయ్య): డి ఈ వరప్రసాద్, ఏఈ భాస్కర్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్, ఉపాధ్యక్షులు అప్పలరాజు, రాజా ,రమేష్, చిన్నప్ప రాజు, బాలాజీ, హేమంత్ రెడ్డి, చిరంజీవి, సోము రాజా రైతులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల సమస్యలను పరిష్కరించి నవంబర్ 7న జరిగే నేరవధిక సమ్మెను విరమింప చేయాలి

### - ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ నాగరాజు



పలమనేరు, అక్టోబర్ 17 ( గరుడ ధాత్రి న్యూస్) : మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని పలమనేరు మహాత్మా గాంధీ పార్క్ లోని మహాత్మాగాంధీకి ఏఐటియుసి మున్సిపల్ కార్మికులు వినతి పత్రం సమర్పించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు యస్.నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికుల సమస్యలను పరిష్కరించడం లో ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదన్నారు ఎవరు చేయలేని పనిని చేస్తూ అతి తక్కువ జీతంతో పని చేసుకుంటున్నా పరిశుద్ధ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వంనిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే వాళ్లనే కార్మికులు వేరే గత్యంతను లేక గద్యంతరం లేక గత్యంతరం లేక సమ్మె చేయవలసిన పరిస్థితి వచ్చిందన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు సంబంధిత అధికారులు ఉద్యోగం చేసుకొని సమస్యను పరిష్కరించి నాయకులతో చర్చించి సమస్యను సామ్రాజ్యం కోరుతుందా సామ్రాస్య పూర్వకంగా చర్చించి ఏడవ తేదీ జరగనున్న సమ్మెను పూర్వంప చేసి ప్రజల ఆరోగ్యాన్ని రక్షించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐటిసి నాయకులు తెలుగు పి రఘు బుర్ర మంజునాథ్ బాబు, వి రమేష్ నాయకులు టి.శ్రీనివాసులు, జి.జాన్ ఆనంద, హెచ్. బాబు, సి.మురళి లక్ష్మమ్మ,అరుణ తదితరులు పాల్గొన్నారు

## ఈ నెల 24న గంగమ్మ ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

### జయప్రదం చేయాలని కమిటీ సభ్యుల ఆహ్వానం

పలమనేరు, అక్టోబర్ 17( గరుడ ధాత్రి న్యూస్ ) : ఈ నెల 24వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 12గం.లకు పలమనేరు శ్రీ తిరుపతి గంగమ్మ ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుందని టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి గిరిబాబు పేర్కొన్నారు. పలమనేరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు నాయకులు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం పై సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంతో ప్రాముఖ్యమున్న గంగమ్మ ఆలయం యొక్క కమిటీ ఏర్పాటు అధికారికంగా 24న ప్రమాణ స్వీకారం చేయనున్నారన్నారు. ఈ కార్యక్రమానికి పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు అన్నదానం ప్రసాదవితరణ చేపట్టనున్నామన్నారు. ఈ బృహత్తర కార్యక్రమానికి ప్రజలందరూ విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ అయిన శ్రీధర్ మాట్లాడుతూ... తమ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ ఏడాది గంగమ్మ జాతరను ప్రజలందరి సహకారంతో ఘనంగా నిర్వహించామన్నారు. ఆ అమ్మవారి చల్లని చూపుతో నేడు విరివిగా వర్షాలు కురవడంతో పాటు చెరువులన్నీ కళకళలాడుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులోనూ భక్తులు మరియు ప్రజల మనోభావాలకు అనుగుణంగా తమ కమిటీ పని చేస్తుందని కాబట్టి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు బ్రహ్మయ్య, కుమార్, మదన్,మాబాషా, చిన్ని, లోకేష్ విజయ శేఖర్, మురళి, అదెప్ప, ఈశ్వర్ ప్రసాద్, రాజేష్, ఆనందతీర్థ రావ్ తదితరులున్నారు.



## జస్టిస్ సీజే గవాయిపై దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేయాలని నిరసనను తెలియజేస్తూ తాహాశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేత

రామసముద్రం:-(గరుడ ధాత్రి)
సామాజిక పరివర్తకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ కోటా డానియల్ మాదిగ సూచనలు సలహాల మేరకు
అన్నమయ్య జిల్లా అధ్యక్షులు వై. రవీంద్రబాబు మాదిగ, సీనియర్ నాయకులు రాజేష్ మాదిగ ముఖ్య అతిథులుగా పాల్గొని భారతదేశ సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సీజే గవాయ్ పై అక్టోబర్ 7న జరిగిన దాడిని ఖండిస్తూ మండలంలోని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, విహెచ్పిఎస్,ఎంఎస్ఎఫ్, ఎంవైఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంబేద్కర్ సర్కిల్ నుండి నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన తెలియజేస్తూ,ర్యాలీగా వెళ్లి రామసముద్రం మండల తహసీల్దార్ కార్యాలయం నందు సీనియర్ అసిస్టెంట్ రెడ్డెప్ప మోమెరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వీరు మాట్లాడుతూ అక్టోబర్ 7న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సీజే గావాయ్ పై దాడి చేసిన రాకేష్ కిషోర్ అనే వ్యక్తిపై



వెంటనే సుమోటో కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని అన్నారు. ఈ దాడి భారత రాజ్యాంగం పైన, సర్వోన్నత న్యాయస్థానం పైన దాడిగా భావిస్తున్నామని, ఇది అప్రజాస్వామ్యమని, జస్టిస్ సీజే గావాయ్ ఈ ఒక దళితుడు కాబట్టి, ఆయన న్యాయమూర్తి స్థానాన్ని ఓర్వలేక ఈ దాడికి పాల్పడ్డ రాకేష్ కిషోర్,పరోక్ష వ్యక్తులపై పాలకవర్గాలు వెంటనే సుమోటో కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గంగాధర్, ఎంఎస్పి సీనియర్ నాయకులు కొండప్ప, ఎంఎస్పి మండల ప్రెసిడెంట్ సుధాకర్, విహెచ్పిఎస్



మండల ప్రెసిడెంట్ విశ్వనాథ్ , ఎంఎస్ఎఫ్ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం, ఎంఎస్ఎఫ్ ప్రెసిడెంట్ భాస్కర్, మైనార్టీ నాయకులు చాంద్ బాషా, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు అశోక్, యువసేన నాయకుడు ప్రశాంత్, యువసేన ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్,నవీన్ కుమార్ ,శివ, నాగ,నరసింహులు, బాలాజీ, మంజు, హరిబాబు, శశికుమార్, నరేంద్ర, రంజిత్ ,హరి, వెంకటేష్, వాసు,రెడ్డి పాతూరు రామచంద్ర, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# విజయపురం మండలంను పారిశ్రామిక హబ్ గా అభివృద్ధి చేస్తాం

**- పరిశ్రమలకు భూ కేటాయింపులతో పాటు స్టాంప్ డ్యూటి కూడా ప్రభుత్వమే భరిస్తుంది**

**- ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్- ఇండస్ట్రియల్ మానుఫాక్చరింగ్ అసోసియేషన్ ప్రతినిధులుతో సమావేశం**

నారాయణవనం, అక్టోబర్ 17(గరుడ ధాత్రి న్యూస్) కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహకారం తో విజయపురం మండలంను పారిశ్రామిక హబ్ గా అభివృద్ధి చేయడం జరుగుతుందని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు. నగరి నియోజకవర్గం విజయపురం మండలం కోసలనగరంలో పరిశ్రమల ఏర్పాటు పై అంబత్తూరు ఇండస్ట్రియల్ మానుఫాక్చరింగ్ అసోసియేషన్ ప్రతినిధులుతో కోసల నగరం నందు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తో కలసి నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కోసల నగరంలో పారిశ్రామిక వాడ ఏర్పాటుకు ఏ - బ్లాక్ లో 1,500 ఎకరాలు భూమిని గుర్తించడం జరిగిందని, పారిశ్రామిక వాడకు అవసరమైన నీటి సదుపాయం, రోడ్డు, మౌలిక సదుపాయాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. తెలుగు గంగ ద్వారా నిరంతరాయంగా నీటిని అందించడం జరుగుతుందన్నారు. పరిశ్రమలకు అవసరమైన భూమి రిజిస్ట్రేషన్ కు సంబంధించి పూర్తి స్టాంప్ డ్యూటి ప్రభుత్వమే భరించి రిజిస్ట్రేషన్ చేయించి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ మాట్లాడుతూ పరిశ్రమల హబ్



ఏర్పాటుతో నియోజకవర్గం అభివృద్ధి చెంది నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. పారిశ్రామిక వేత్త లకు ప్రభుత్వం నుండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

# అమ్మా కృపా లక్ష్మి... అభివృద్ధికి సహకరించాలి కానీ.. వ్యక్తిగత దూషణలు ఎందుకమ్మా..?

**-ప్రెస్ మీట్ లో ఆర్టిఐ జిల్లా అధ్యక్షుడు జయరాజ్**

ఎస్ఆర్ పురం న్యూస్..) గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ కృపా లక్ష్మి... వ్యవహారం లో నిలకడ కనబడలేదని ,అందుకు ఆమె నిరంతరంగా పెట్టే ప్రెస్ మీట్లే నిదర్శనమని జిల్లా ఆర్టిఐ అధ్యక్షుడు జయరాజ్ విశదీకరించారు. శుక్రవారం మండలంలోని విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే తామస్ పై.. కృపా లక్ష్మి చేసిన ఆరోపణలకు కౌంటర్గా తెలుగుదేశం నాయకులతో కలిసి ఆయన మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కొంతకాలంగా నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ తనదైన శైలిలో దూసుకుపోతున్నారని... ఇదంతా పట్టని వైఎస్ఆర్సిపి ఇన్చార్జి కృపా లక్ష్మి కి మింగుడు పడకుండా... ఆడదానిపై అమానుషంగా ఎమ్మెల్యే మాట్లాడడం జరుగుతుందని... కొంతమంది మహిళలు వెంటపెట్టుకొని కేసు పెట్టడంపై పునరాలలోచిన చేయాల్సి ఉందని సూచించారు. అమ్మా ...కృపా లక్ష్మి ఎమ్మెల్యేకు మహిళలంటే గౌరవం ఉందని,, అంతేకానీ ఆయన ఏనాడు నీ వస్త్రధారణ గురించి గానీ, మీ ఫ్యామిలీ గురించి గానీ మాట్లాడడం జరగలేదన్నారు. నీకు ఏదైనా ఆధారాలు ఉంటే... మీడియా ముందు ప్రవేశపెట్టాలని కోరారు. అంతేకానీ ఎమ్మెల్యే నియోజకవర్గంలో చేసే అభివృద్ధిపై దృష్టి పెట్టారు గాని.... మీ వ్యక్తిగత విషయాలపై ఆయన ఎన్నడు కించెంత కూడా ఆలోచన చేయలేదన్నారు. ఎస్ ఆర్ పురం మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటాచలం మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో అసెంబ్లీలో నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి అమ్మగారిని హేళన చేసి అవమానపరిచి మాట్లాడినప్పుడు మీ నీవు ఏమయ్యావు జూపూడి ప్రభాకర్ ఇప్పుడేమో అవాకులు చవాకులు పేలుస్తున్నావు అప్పుడు కనిపించలేదా ఇప్పుడేదో అవమానం జరిగిపోయింది అని మాట్లాడుతున్నావు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే మంచిదే జూపూడి ప్రభాకర్ రావు కు ఎస్ఆర్ పురం మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటాచలం హెచ్చరించారు అనంతరం బూత్ కన్వీనర్ గజేంద్ర మాట్లాడుతూ అయ్యా నారాయణస్వామి నీకు వయస అయిపోయింది ఎప్పుడు ఏం మాట్లాడతావో ఎవరికీ అర్థం కాదు నీవు చేసిన అక్రమాలు అన్ని మాకు తెలుసు ఎక్కడెక్కడ అపార్ట్మెంట్లో ఉన్నాయో అంతా మాకు తెలుసు మీ గుట్టు విప్పితే అంతా బయటకు




వస్తాయి కాస్త నోరు అదుపులో పెట్టుకోవాలని గజేంద్ర ఆరోపించారు . ఇకనైనా సిగ్గుమాలిన ఆరోపణలు మాని... నియోజకవర్గ అభివృద్ధి కొనసాగింపుకు ఎమ్మెల్యేతో కలిసి పనిచేస్తే మంచిదని సూచించారు. ఈ కార్యక్రమంలో , టిడిపి నాయకులు అరుణ్, కార్వేటి నగరం ఎస్సీ సెల్ అధ్యక్షుడు మురళి, ఇంకా తదితరులు పాల్గొన్నారు

# సదంలో ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం

సదుం గరుడ ధాత్రి అక్టోబర్ 17
సదుం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ బాలిక దినోత్సవం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలకు నైతిక విలువలు విద్య కు సంబంధించి పలు విషయాలు తెలియజేశారు. బాలికలకు చదువు ముఖ్యమని చెప్పారు
బాల్య వివాహాలు చేయకూడదని చెప్పారు. అనంతరం విద్యార్థులకు పలు రకాల పోటీలు నిర్వహించి బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సదుం ఏఎస్ఐ సత్యనారాయణ ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, ఐసిడిఎస్ సూపర్వైజర్ మల్లీశ్వరి, హెల్త్ సూపర్వైజర్ శిఖామణి, కళాశాల లెక్చరర్ జగదీష్, ఉపాధ్యాయులు సరోజమ్మ, శ్రీరాములు, ఖాదర్ బాషా రుక్మిణి, చిరంజీవి ,అంగన్వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## సబ్ స్టేషన్ కార్యాలయంలో ఘనంగా ఆయుధ పూజ వేడుకలు

రామసముద్రం:-(గరుడ ధాత్రి)
రామసముద్రంమండలం లోని సబ్ స్టేషన్ లో శుక్రవారం డి ఈ ఈ హరికుమార్,ఏఇ మస్తాన్ ఆధ్వర్యంలోఘనంగా దసరా ఆయుధ పూజ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈసందర్భంగాసబ్ స్టేషన్ కార్యాలయ ఆవరణలోఅమ్మవారికి పలురకాల పుష్పాలతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించిన



అర్చకులు ఈకార్యక్రమంలో ఏ డి,ఏ ఈ విద్యుత్ సిబ్బంది అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం సబ్ స్టేషన్ కార్యాలయం లో ఆయుధ పూజలు ఘనంగా నిర్వహించారు,అనంతరం తీర్థప్రసాధాలను ప్రజలకు, సిబ్బందికి అందజేశారు, వేడుకలలో,ఏ డి హరికుమార్,ఎ ఈ మస్తాన్ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబుకు జీవితాంతం రుణపడి ఉంటాం.

**- ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్.- దండి కుప్పం చెరువులో జల హారతి.**

**- భారీ ఎత్తున తరలివచ్చిన జనం.- ఆనందం వ్యక్తం చేసిన రైతులు, ప్రజలు.**

కుప్పం,అక్టోబర్ 17 ( గరుడ ధాత్రి న్యూస్): శ్రీశైలం నుండి 738 కిలోమీటర్ల దూరంలోని కుప్పంకు కృష్ణా జలాలను తీసుకువచ్చిన అపర భగీరథుడు నారా చంద్రబాబునాయుడు అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ప్రాజెక్ట్ సలహా మండలి పొలిటికల్ చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండల పరిధిలోని దండికుప్పం చెరువులో కృష్ణమ్మకు జల హారతి కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కూటమి నాయకులు, ప్రజలు,రైతులు పాల్గొన్నారు. కృష్ణమ్మ జలాలు




కుప్పంకు తీసుకు వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు రుణపడి ఉంటామని నేతలు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కుప్పంకు కృష్ణా జలాలు తీసుకువచ్చేందుకు కంకణ బద్ధుడై పనిచేశారన్నారు. ఈ జలహారతి కార్యక్రమం సందర్భంగా రైతులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. కృష్ణమ్మ జలాలతో కుప్పం నియోజకవర్గంలోని అన్ని చెరువులను నింపడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం, శాంతిపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిగం ఉదయ్ కుమార్ నాయుడు, కూటమి నాయకులు, ప్రజలు,రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి అండగా ఉంటాం-పెద్దిరెడ్డి కుటుంబం



సోమల, అక్టోబర్ 16( గరుడ ధాత్రి న్యూస్ ):
మృతురాలి కుటుంబానికి పెద్దిరెడ్డి కుటుంబం అండగా ఉంటుందని వైయస్ఆర్సీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి అన్నారు. మండలంలోని ఇరికిపెంట పంచాయతీ ఎస్. నడింపల్లికి చెందిన వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు రెడ్డప్ప, రవీంద్ర గార్ల మాతృమూర్తి చనిపోవడంతో ఆమె మృత దేహాన్ని ఆయన సందర్శించి నివాళులు అర్పించారు. బాధ్యత కుటుంబాన్ని పరమరశించి వారి కుటుంబానికి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి కుటుంబం అండగా ఉంటుందని, అధైర్య పడొద్దని భరోసా కల్పించారు. కార్యక్రమంలో సుందర్ రాజులు, సూరి రెడ్డి, సర్పంచులు రెడ్డప్ప, జయరాం, నాయకులు షైక్ భాష, షాహిద్, వడ్డిపల్లి మంజునాథ, గిరి, ప్రతీప్, వైస్ ఎంపీపీ సయ్యద్ భాష, ప్రసాద్, ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

## చీఫ్ జస్టిస్ పై దాడి చేసిన వ్యక్తిని అరెస్ట్ చేయాలని తహసిల్దార్ కు వినతి పత్రం



సోమల అక్టోబర్ 17 ( గరుడ ధాత్రి న్యూస్ ):
ఢిల్లీలో సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై దాడి చేసిన వ్యక్తిపై వెంటనే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్పీ నేతలు శుక్రవారం సోమల తహసిల్దార్ మధుసూదన్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 7 వ తేదీన భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో ఓ కేసుకు సంబంధించి లాయర్ల వాదనలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి సుప్రీం ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై తన షూను విసిరి దాడికి పాల్పడడం అనాగరికమైన చర్య అన్నారు. న్యాయమూర్తిపై దాడిని ప్రజాస్వామిక స్ఫూర్తి, రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే పరిగణించాలన్నారు. సంబంధిత దాడి సమస్త భారతీయులను దిగ్భ్రాంతికి గురి చేసిందని, ముఖ్యంగా దళిత, పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేతలు ఎం ఎస్ పి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఊర్లో గు(బ)డి ఆవశ్యం

## - ఆధ్యాత్మిక చింతన పెంచాలి - కుల వృత్తులను ప్రోత్సహించాలి
## - కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి వెల్లడి

తిరుపతి/గరుడ ధాత్రి/అక్టోబర్ 17

భారతదేశ హిందూ సంస్కృతి సాంప్రదాయాలను, ఆధ్యాత్మిక భావాలను పెంపొందించడంలో భాగంగా ప్రస్తుత పరిస్థితులలో ప్రతి ఊర్లో గుడి, బడి నిత్యం ఆవశ్యమని కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విజయేంద్ర సరస్వతి వెల్లడించారు. స్థానిక సూరపరాజుపల్లిలో శ్రీ రామాలయ మహా కుంభాభిషేక కార్యక్రమంలో ఆయన పాల్గొని స్థానిక భక్తులను ఉద్దేశించి అనుగ్రహభాషన చేశారు. రామాలయంలో శాస్త్రోక్తంగా నిర్వహించిన పూజల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని భక్తులను ఆశీర్వదించారు. విజయేంద్ర సరస్వతి స్వామి వాళ్ళ బృందానికి ఆలయ ధర్మకర్త సురపురాజు శివరామరాజు, కేటీ రామరాజులు మంగళ వాయిద్యాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం శివరామరాజు గృహంలో స్థానిక భక్తులతో స్వామీజీ పేరుపేరునా పలకరించి ముచ్చటించారు. అనంతరం భక్తులకు పలు సూచనలు చేశారు ప్రతి ఊర్లో ఆలయాలను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని, ఆలయ నిర్వహణకు ఎవరూ





లేరనే భావన వదిలేయాలని అది భగవంతుడే చూసుకుంటాడని తెలిపారు. కుల వృత్తులను ప్రోత్సహించి వారికి ఆదాయ మార్గాలను చూపించి, సాంకేతిక పరిజ్ఞాన పెరుగుతున్న నేటి తరుణంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా కర్మాగారాలను ఏర్పాటు చేయాలన్నారు. బాల్య దశలో ఆధ్యాత్మిక చింతన పెంపొందించే దిశగా పెద్దలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వగ్రామంలో ఆలయ నిర్మాణానికి సిద్ధపడిన శివరామరాజును అభినందించారు. ఇలాంటి ఆలయాల ప్రారంభోత్సవాలకు టీటీడీ లాంటి ఆధ్యాత్మిక కేంద్రాలు, ప్రగతి పదంలో నడుస్తున్న పీఠాలు ముందుకు రావాలన్నారు. ఈ మహా కుంభాభిషేక కార్యక్రమంలో సురపరాజ శివరామరాజు, కొండూరు తులసీరామరాజు కుటుంబ సభ్యులతో పాటు రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండ్రాజు సుకుమార్ రాజు, శివరాజు, చెంగల్ రాజు( బిజెపి), మాధవ రాజు, వ్యూహ లక్ష్మీదేవి ఆలయ ధర్మకర్త మాసి కృష్ణమూర్తి, నారాయణ బాబు రాజు, నాగేశ్వరరాజు, సుసివ్, సుజాత, సుషివ్, సుషిత, సుబ్బరాజు, విజయమ్మ, సునీల్, అనిల్,శిరీష, మయూరి, స్థానిక గ్రామస్తులు, విశేష సంఖ్యల శ్రీరామ భక్తులు పాల్గొన్నారు.

# సమాజానికి కుటుంబానికి బాలిక ఒక ఆణిముత్యం

## - నేటి ఆడపిల్ల రేపటి అమ్మ..... డి సి పి ఓ డి.సుబ్రమణ్యం

పూతలపట్టు అక్టోబర్ 17 (గరుడ దాత్రి న్యూస్)

సమాజానికి కుటుంబానికి బాలిక ఒక ఆణిముత్యం అని నేటి ఆడపిల్లలే రేపటి అమ్మ అని జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి డి. సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. అంతర్జాతీయ బాలిక వికాస వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారిక అధికారి వారి ఆధ్వర్యంలో శుక్రవారం పూతలపట్టు జిల్లా పరిషత్ఉన్నత పరిషత్ పాఠశాల నందు విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిసిపిఓ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థి దిశ ఒక కీలకమైన మైలురాయి అంటూ విద్య యొక్క విలువ తెలుసుకొని మీ జీవితాన్ని మీరే మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాలికల హక్కులు , చదువుకోవాల్సిన ఆవశ్యకత, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడం, సమాజంలో ఉండవలసిన తీరు, బాల్యవివాహాలు చేసుకోకుండా వారి భవిష్యత్తు బంగారు బాట కావడానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పూతలపట్టు విద్యాశాఖ అధికారి వాసుదేవన్ చక్కగా వివరించారు. బాల్య వివాహాలు చేసుకోకుండా, చదువు డిగ్రీ వరకు కొనసాగిస్తామని పిల్లలందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మధుసూదన్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు, ఐ సి టి సి సూపర్వైజర్ ఐ. భారతి,సి హెచ్ ఓ లక్ష్మీనారాయణ,ఎంపీ ఎస్పీఓ నరసింహులు, హెూమియో మెడికల్ ఆఫీసర్ నాన్సీ గ్రేస్,హెల్త్ సూపర్వైజర్ నూర్జహాన్, ఉపాధ్యాయులు నాదముని, జి .కృష్ణమూర్తి, రవి, తదితర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





# మీడియా పాత్ర ఎంతో కీలకం :

### అభినందన సభలో ఎస్పీ ప్రశంస
### ప్రజా కళావేదిక ఆధ్వర్యంలో ఘనంగా
### సీనియర్ జర్నలిస్టులకు సత్కారం

తిరుపతి /గరుడ ధాత్రి/అక్టోబర్ 17 :

ప్రజాస్వామ్య పరిరక్షణలో మీడియా పాత్ర ఎంతో కీలకమని తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు అన్నారు. సామాజిక మాధ్యమాలను కూడా మంచి పనుల కోసమే వినియోగించాలని ఆయన సూచించారు. ప్రజా కళావేదిక ఆధ్వర్యంలో శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో పలువురు సీనియర్ జర్నలిస్టులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు సంస్థ వ్యవస్థాపక చైర్మన్ అరవ జయపాల్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, సుధీక్ష గ్రూప్ కంపెనీల అధినేత, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ - డా. వి.వి గిరిల మనవడు డాక్టర్ గౌరవరం సుబ్రహ్మణ్యం శర్మ పాల్గొని ప్రసంగించారు. విశిష్ట అతిథులుగా శ్రీశ్రీ కళావేదిక జాతీయ ఉపాధ్యక్షుడు, ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు, విశ్రాంత లెక్చరర్ కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ సి. నారాయణస్వామి హాజరై మాట్లాడారు. సమాజ అభివృద్ధి శాంతిభద్రతల పరిరక్షణలో మీడియా సహకారం మరువలేనిదని ఎస్పీ అన్నారు. మీడియా సంస్థలు, జర్నలిస్టులు అందించే సహాయం ఎంతో విలువైనదని, ఎప్పటికీ గుర్తుండిపోయేదని అన్నారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడంలో, అభివృద్ధి పనుల గురించి ప్రజలకు తెలియజేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తారన్నారు. మీడియా సహకారంతోనే ఎన్నో ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతం అవుతాయన్నారు. శాంతిభద్రతలు, జిల్లా అభివృద్ధి వంటి అంశాలలో అధికారులకు మీడియా తన వంతు సహకారం అందిస్తుందన్నారు. డాక్టర్ సుబ్రమణ్య శర్మ మాట్లాడుతూ, సామాజిక, రాజకీయ సంఘటనలను ప్రజల ముందుంచడంలో మీడియా ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. జర్నలిస్టులకు సహకరించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు. తన



సంస్థల ద్వారా ఎంతో మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంపొందించానని వివరించారు. ఈ సందర్భంగా జర్నలిజం ప్రాముఖ్యతను వివరించేలా అరవ జయపాల్ రాసిన చైతన్య గీతాన్ని కళాకారులు చలపతి, సుమతి, కృష్ణకుమారి బృందం ఎంతో చక్కగా ఆలపించారు. అనంతరం పలువురు సీనియర్ జర్నలిస్టులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రికల జర్నలిస్టులు, ఉప సంపాదకులు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, వెటరన్ జర్నలిస్టులు, విశ్రాంత పాత్రికేయులు, కవులు, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులపై సమీక్షా

## సమావేశంలో పాల్గొన్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి .






తిరుపతి/గరుడ ధాత్రి/అక్టోబర్ 17

తిరుపతి శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దివాకర్ రెడ్డి గారు, జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ గారితో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు సంబంధిత అధికారులు, ప్లానింగ్ అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేసారు శెట్టిపల్లి భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకడంతో, త్వరలోనే లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు జిల్లా యంత్రాంగం సిద్ధం అవుతున్నదని, అందులో భాగంగా శెట్టిపల్లిలో ఆధునిక మౌలిక సదుపాయాలతో కూడిన లేఔట్ నిర్మాణం జరుగుతుందనీ, అందులో రోడ్లు, డ్రైనేజ్, త్రాగు నీటి పైపులు, విద్యుత్ మరియు పార్కులు వంటి సదుపాయాలు సమగ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. లే అవుట్ డెవలప్మెంట్ పనులను సమన్వయం చేసుకొని త్వరితగతిన పూర్తి చేయాలని తుడా మరియు రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో తిరుపతి రెవెన్యూ అధికారి రాంమోహన్, తుడా చీఫ్ ప్లానింగ్ అధికారి దేవి కుమారి, తుడా భూ సేకరణ అధికారి సుజన,తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు,అసిస్టెంట్ ప్లానింగ్ అధికారి వాణిశ్రీ, ఎస్.ఈ కృష్ణా రెడ్డి, తిరుపతి అర్బన్ తహసీల్దార్ సురేష్, %ూజుజూవీ% సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు రెయిన్ కోట్లు పంపిణీ

పలమనేరు, అక్టోబర్, 17 ( గరుడ ధాత్రి న్యూస్ ) : పలమనేరు పురపాలక సంఘ కార్యాలయము నందు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మానేజ్మెంట్ అసోసియేషన్ (ఏపియూఎస్ఎం) వారి ఆధ్వర్యములో పురపాలక సంఘ పారిశుధ్య కార్మికులకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ రైన్ కోట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమము జరిగినది. ఈ సందర్భంగా



ఏపియూఎస్ఎం ప్రెసిడెంట్ శ్రీనివాసులు (ఆదర్శ స్కూల్) మాట్లాడుతూ పలమనేరు పరిశుభ్రముగా ఉంచుటలో పారిశుధ్య కార్మికుల కృషి ఎనలేనిదని మరియు వారి కృషి వలనే పలమనేరు రాష్ట్ర స్థాయిలో స్వచ్ఛ అవార్డు సాధించ గలిగినదని వారిని అభినందిస్తూ రాబోవు వర్షాకాలము దృష్ట్యా రైన్ కోట్స్ అందించడము జరిగినదన్నారు.అనంతరం మున్సిపల్ కమీషనర్ రమణారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి స్వచ్ఛంద సంస్థలు మరియు అసోసియేషన్ల ద్వారా పారిశుధ్య కార్మికులకు ప్రోత్సాహకాలు అందించడము శుభపరిణామము అని వారిని అభినంధించినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆర్ ఓ అనిల్ కుమార్, ఏపియూఎస్ఎం వైస్-ప్రెసిడెంట్ లక్ష్మీ ప్రసాద్ (వాణి విద్యాశ్రామం), గిరిధర్ మూర్తి (సాయిమేధ స్కూల్), జగదీశ్ (శారద స్కూల్), ప్రమోద్ (నేషనల్ పబ్లిక్ స్కూల్), చంద్ర శేఖర్ (బృందావన్ స్కూల్) పురపాలక సంఘ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలంక కాలనీ కాదు...ఇకపై జీజేఎం కాలనీగా మారుస్తాం

చిత్తూరుఅక్టోబర్17( గరుడదాద్రి న్యూస్)ఆయన మాట తీరు, ప్రజల పట్ల చూపించే ఆప్యాయత, సమస్యలు అడిగి తెలుసుకున్న తీరు, అక్కడికక్కడే సమస్యల పరిష్కారానికి చేపట్టిన చర్యలతోస్థానికులుసంతోషంతో ఉబ్బి తబిబ్బయ్యారు. మేమంతా మీ వెంటే ఉంటా మంటూ, మా కాలనీకి మీ పేరే పెడతాం అంటూ మాటిచ్చిన సంఘటన చిత్తూరు నగర పాలక సంస్థ శ్రీలంక కాలనీలో జరిగింది. సోమవారం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ గారు 15వ వార్డు పరిధిలో శ్రీలంక కాలనీలో పర్యటించారు. ఎన్నో ఏళ్లుగా వాళ్ళ ఎదుర్కొంటున్న సమస్యలను అక్కడికక్కడేపరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. వారు విన్నవించిన ప్రతి సమస్యను సంబంధిత అధికారులకు అప్పగించి పరిష్కరించెందుకు అక్కడికక్కడే చర్యలు తీసుకున్నారు. దీంతో స్థానికులు



సంతోషం వ్యక్తం చేస్తూ... మేమంతా మీ వెంటే నడుస్తామంటూ ఎమ్మెల్యే గారికి మాటిచ్చారు. ఈ మేరకు స్థానిక అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఆర్ రాజా, మహిళలు.. తెదేపా పార్టీ కండువాలు వేసుకుని ఎమ్మెల్యే గారి ఆధ్వర్యంలో పనిచేస్తామని ప్రకటించారు. శ్రీలంక కాలనీ పేరును జీజేఎం కాలనీగా మారుస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ఈశ్వరరావు, నీరజాక్షులు నాయుడు, రాము తదితరులు పాల్గొన్నారు.



## సంతపేట లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

చిత్తూరు అక్టోబర్ 17 ( గరుడ దాత్రి న్యూస్,)చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ శుక్రవారం సంతపేట పరిధిలోని లోతట్టు ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. బుడమల చెరువును పరిశీలించి కట్టల అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు. చెరువు మొరవ నీరు సంతపేట రహదారులపై ప్రవహిస్తుండడంపై సత్వరం చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు పక్కన కాలువలను తవ్వి నీరు రోడ్డు పైకి రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరానగర్ లో రోడ్డుపై నీరు నిలవకుండా కల్వర్టర్ ను నిర్మించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. స్థానికంగా ఉన్న చుడా పార్కును పరిశీలించారు. విజయలక్ష్మి కాలనీ, దొంగల బావి తదితర ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. పలుచోట్ల రోడ్లపై నిలిచిన వర్షపు నీటిలోనే నడుచుకుంటూ వెళ్లి స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వర్షాల వల్ల ఎక్కడికక్కడ నీరునిలవకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బుడిమాల చెరువు నీరు రోడ్లపై ప్రవహించడం పై ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ పి నరసింహ ప్రసాద్, ఎంహెచ్వో డా. లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, స్థానిక నాయకులు మోహన్, ఈశ్వర్, నరేష్, పచ్చప్ప, శశి, అశోక్, సూరి, సురేష్, అరుణ, కుప్పన్, సంతపేట డెవలప్మెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఉంజల్ సేవలో పద్మావతి అమ్మవారు

నారాయణవనం అక్టోబర్ 17 (గరుడధాత్రి న్యూస్ ) మండల కేంద్రమైన నారాయణవనంలో వెలసిన ప్రముఖ ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం టిటిడి ఆలయమైన శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం పద్మావతి అమ్మవారికి ఘనంగా ఉంజల సేవ నిర్వహించారు. ఉదయం6 గంటలకు సుప్రభాత సేవతో స్వామి అమ్మవార్లను మేల్కొల్పి, నిత్య పూజా కార్యక్రమాల అనంతరం10 గంటలకు స్వామి అమ్మవార్లకు పాలు పెరుగు నెయ్యి కొబ్బరి నీళ్లు సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. తర్వాత వివిధ పుష్పాలతో సు మనోహరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.సాయంత్రం పద్మావతి అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో సు మనోహరంగా అలంకరించి తిరుచ్చి వాహనంపై అధిరోహించి ఆలయ ప్రాంగణంలో ఊరేగించి ఉంజల సేవ వేడుకగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి నాగరాజు, అర్జిత్ ఇన్స్పెక్టర్ భరత్, ఆలయ అర్చకులుశ్రీధర్ భట్టాచార్యులు, శ్రీనివాస భట్టాచార్యులు, ఆలయ సిబ్బంది, వాహన మోతగాళ్లు భక్తులు తదితరులు పాల్గొన్నారు.ది



# సర్వేపల్లిలో టీడీపీలోకి చేరికలు

**తెలుగుదేశం పార్టీలో చేరిన వెంకటాచలం మండలం సర్వేపల్లికి చెందిన 23 కుటుంబాలు**





మనుబోలు. 17.10.2025.(గరుడ దాత్రి)నెల్లూరు వేదాయపాళెం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారికి ఆత్మీయ ఆహ్వానం పలికిన శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపాత, కొత్త నాయకులు అందరూ కలిసి గ్రామాల అభి వృద్ధికి కృషి చేయాలని సోమిరెడ్డి పిలుపు

టీడీపీలో చేరిన వారిలో నీటి సంఘం మాజీ అధ్యక్షులు యల్లసిరి శ్రీనివాసులు రెడ్డి, పొనకా రఘురామిరెడ్డి, యల్లసిరి విజయభాస్కర్ రెడ్డి, యల్లసిరి జగదీష్ రెడ్డి, తురకా సుబ్బారావు, బొచ్చు ప్రసాద్, బొచ్చు రమణి, ఈగా వెంకటేశ్వర్లు, దేగా కొండయ్య, షేక్ మస్తాన్, తదితరులు.

# నిబంధనలు అతిక్రమించి, అక్రమంగా బాణసంచా తయారీ, విక్రయించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు-జిల్లా యస్.పి. డా. అజిత వేజెండ్ల, ఐ. పి. ఎస్.

మనుబోలు. 17.10.2025.(గరుడ దాత్రి)
బాణసంచా తయారీ కేంద్రాలు, స్టోరేజ్ గోడౌన్స్, నిల్వ, మందు గుండు సామాగ్రి విక్రయించే దుకాణాలను మరియు పరిసర ప్రాంతాల భద్రతాపరమైన ప్రామాణికలను పాటిస్తున్నారా లేదా క్షుణ్ణంగా తనిఖీ చేయాలని పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా యస్.పి.

ప్రజా శ్రేయస్సే ప్రధాన ధ్యేయంగా, ప్రజలందరికి శాంతియుతంగా, సురక్షితంగా దీపావళి పండుగ జరుపుకోవడానికి అనువైన వాతావరణం నెలకొల్పడం ఈ చర్యల ముఖ్య ఉద్దేశ్యం.

జిల్లాలో బాణసంచా తయారీ, విక్రయాలు చేసేవారు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండి, ప్రభుత్వ నియమ నిబంధలకు లోబడి బాణసంచా విక్రయించాలని శుక్రవారం దీపావళి పండుగను పునస్కరించుకుని మీడియాతో మాట్లాడారు. అలాగే ప్రెస్ నోట్ ను అన్ని పోలీస్ స్టేషన్కు విడుదల చేశారు.

బాణసంచా వంటి పేలుడు పదార్థాలు ఇంట్లో నిల్వ ఉంచరాదు.. బహిరంగ ప్రదేశాల్లో సంబంధిత అధికారులు కేటాయించిన ప్రదేశాలలో మాత్రమే, నిర్ణీత ప్రమాణాల మేరకు ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేసుకొని విక్రయించుకోవాలి.లిముందస్తు జాగ్రత్త చర్యల వల్లనే ప్రమాదాలను నివారించగలం

ఉల్లంఘనల తీవ్రతను బట్టి, జరిమానా, తాత్కాలిక లేదా శాశ్వత లైసెన్స్ రద్దు, లేదా కారాగార శిక్ష వరకు విధించబడవచ్చు

జిల్లాలో అక్రమంగా తయారయ్యే టపాసులు, నిల్వ, సరఫరా, విక్రయాలు చేసే వారిపై ప్రత్యేక నిఘా.. అతిక్రమించి విక్రయించినా చట్ట ప్రకారం శిక్షార్హులు.

బాణసంచా విక్రయ/తయారీ లైసెన్స్ కల్గిన దుకాణదారులు ప్రమాదాలు నివారణ కొరకు పాటించాల్సిన నియమ నిబంధనలు.తయారీ చేసే టపాకాయలు ఇండియన్ స్టాండర్డ్స్ బ్యూరో (బి. ఐ. ఎస్) లేదా సంబంధిత నియంత్రణ సంస్థల ద్వారా నిర్దేశించబడిన ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలి.ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ తప్పనిసరిగా పాటించాలన్నారు.కార్మికుల భద్రతకు అనుగుణంగా అగ్ని మాపక సదుపాయాలు, శుభ్రమైన గాలి సరఫరా వ్యవస్థ మొదలైనవి తప్పనిసరిగా ఉండాలి.

మందు గుండు విక్రయదారులు తప్పనిసరిగా కాటన్ దుస్తులు ధరించాలి.

ప్రతీ దుకాణం వద్ద రెండు అగ్ని నిరోధక సిలెండర్లు, రెండు బకెట్ల పొడి ఇసుక, నీరు అందుబాటులో ఉంచుకోవాలి.బాణసంచా సామాగ్రి తయారీ, నిల్వ కేంద్రాలు నివాస ప్రాంతాలకు, విద్యాసంస్థలకు, హాస్పిటల్స్ కు దూరంగా ఉండాలి.ఫైర్ అలారం సిస్టం ఏర్పాటుతో పాటు అత్యవసర పరిస్థితిలో అగ్ని మాపక సిబ్బందికి సమాచారం అందించేలా ఆయా కేంద్రాల వారికి అవగాహన కలిగించాలి.

మందు గుండు విక్రయ కేంద్రాలను అధికారులు అనుమతించిన ప్రదేశంలోనే ఏర్పాటుచేయాలి.

18 సంవత్స రాల లోపు వయస్సు కలిగిన వారిని మందుగుండు సామాగ్రి తయారీ, నిల్వ కేంద్రాలలో పనిచేయించరాదన్నారు.

బాణసంచా దుకాణాలకు దూరంలో వాహనాలను నిలుపుకునేలా చూసుకోవాలి

తయారీ ప్రక్రియలో ఉత్పన్నమయ్యే రసాయన వ్యర్థాల విడుదల సురక్షితమైన ప్రాంతాలకు, పర్యావరణ నియమాల ప్రకారం నిర్వహించబడాలి.

నిల్వ ప్రదేశాలు అగ్ని ప్రమాదాన్ని నివారించడానికి తగిన విధంగా ఉండేలా మరియు ధూమపానం, మంటలు వంటి వాటికి దూరంగా ఉండేలా చూసుకోవాలి.సరఫరా చేసేటప్పుడు టపాకాయలు పాడైపోకుండా లేదా దెబ్బతినకుండా ఉండేలా సరైన ప్యాకేజింగ్ మరియు రవాణా పద్ధతులు అనుసరించబడాలి.అమ్మకం చేయబడే టపాకాయలు తేదీ గడువు దాటినవి కాకుండా, నాణ్యత కలిగినవిగా



ఉండేలా చూసుకోవాలి

కస్టమర్లకు టపాకాయల ఉపయోగం సంబంధిత భద్రతా సూచనలు అందించబడాలి.

ఆయా కేంద్రా లలో పనిచేసే వారికి ప్రమాద సమయంలో తీసుకోవలసిన చర్యలపై అవగాహన కలిగి ఉండాలి.

టపాకాయల తయారీదారులు, అమ్మకందారులు, సరఫరాదారులు మరియు నిల్వదారులు పోలీసులతో సహకరించి, ఈ నియమాలు పాటించేలా సహాయపడగలరు.జిల్లాలో ఎక్కడైనా బాణసంచా అక్రమ విక్రయాలు, తయారీ, నిల్వల సమాచారాన్ని ఉంటే స్థానిక పోలీసులకు లేదా పోలీస్ డయల్ 112 ద్వారా పోలీసులకు తెలియచేయాలని సూచన. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.

# జిల్లా కలెక్టర్ ను కలిసిన సూళ్లూరుపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆకుతోట రమేష్.



తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం 17-10-25 (గరుడదాత్రి) సూళ్లూరుపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆకుతోట రమేష్ శుక్రవారం తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ను కలుసుకోవడం జరిగింది, దొరవారి సత్రం మండలంలోని ఏకొల్లు పంచాయతీ పరిధిలోని 2.89 ఎకరాలు భూమిని కేటాయించాలని కోరుతూ కలెక్టర్కు అర్జీ సమర్పించడం జరిగింది, రైతులకు అందుబాటులో, వడ్లు ఆరబోసుకోవడానికి అవసరమైన ప్లాట్ఫామ్స్ నిర్మించడానికి అలాగే వడ్లు నిల్వ చేసుకోవడానికి అవసరమైన గోడౌన్లు నిర్మించడం కోసం స్థలం అవసరం ఉందని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ సహకారంతో ఈ పనులు పూర్తి చేయడం జరుగుతుందని ఆకుతోట రమేష్ తెలియజేశారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

శ్రీకాళహస్తి,అక్టోబర్, 17 (గరుడ దాత్రీ న్యూస్) :శ్రీకాళహస్తి మండలంలో ముగ్గురు మృతి చెందడంతో శుక్రవారం శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి వారి గ్రామాలకు వెళ్లి మృతులకు పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.శ్రీకాళహస్తి మండలంలోని పోలీ గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దయాకర్ యాదవ్ తల్లి వృద్ధాప్యంతో శుక్రవారం మృతి చెందారు.ఈ సంఘటన తెలుసుకున్న బియ్యపు మధుసూదన్ రెడ్డి పోలి గ్రామానికి వెళ్లి దయాకర్ యాదవ్ తల్లికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం దయాకర్ యాదవ్ ని పరామర్శించి



తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అనంతరం శ్రీకాళహస్తి మండలంలోని పాపనపల్లి గ్రామానికి చెందిన పెంచలయ్య కుమారుడు నవీన్(21), వెంకటసుబ్బయ్య కుమారుడు పవన్(20) బుధవారం సాయంత్రం సొంత పనుల నిమిత్తం వెంకటగిరికి వెళ్లి తిరిగి వారి స్వగ్రామానికి వస్తుండగా శ్రీకాళహస్తి మండలంలోని ఆంజనేయపురం వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు.ఈ సంఘటన తెలుసుకున్న బియ్యపు మధుసూదన్ రెడ్డి పాపనపల్లి గ్రామానికి చేరుకొని పవన్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం నవీన్ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి శ్రీకాళహస్తి నియోజకవర్గం వాలంటీర్ విభాగం అధ్యక్షుడు రంగినేని చెంచయ్య నాయుడు, ఇనగలూరు సర్పంచ్ చెలికం నాగరాజు రెడ్డి, వైఎస్సార్సీపీ మండల యువ నాయకుడు సట్టు నరేష్ రెడ్డి, ఎస్ సి సెల్ మండల నాయకుడు జగ్గరాజుపల్లి శివకుమార్, కలివేలయ్య పులికొండ ఈశ్వరయ్య, చిన్నబ్బయ్య యాదవ్, ప్రసాద్ నాయుడు, వెంకటేశ్వర్లు నాయుడు, లవ్ కుమార్ నాయుడు, కృష్ణయ్య, రామకృష్ణయ్య, వెంకటరత్నం, సుధాకర్, మేలచ్చురు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ఇంచార్జి చల్లా రామచంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి జిల్లా నాయకుడు నాన బాల లక్ష్మణ్ కుమార్ ,

**టిడిపి జిల్లా సాంస్కృతి శాఖ ప్రధాన కార్యదర్శి దుద్యాల అప్పి రెడ్డి యాదవ్ , -పుంగనూరు మండల అధ్యక్షుడు మాధవ రెడ్డి**

**సీసీ రోడ్డు నిర్మాణం కొరకు అడిగిన వెంటనే హామీ ఇచ్చిన -పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి**

పుంగనూరు గరుడదాత్రి ప్రతినిధి శుక్రవారం అక్టోబర్ 17 పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డిని కూటమి నాయకులు తెలుగుదేశం పార్టీ జిల్లా సాంస్కృతిక శాఖ ప్రధాన కార్యదర్శి దుద్యాల అప్పి రెడ్డి యాదవ్, పుంగనూరు మండల అధ్యక్షుడు మాధవరెడ్డి, బిజెపి జిల్లా ప్రజాఫోర్ కన్వీనర్ నానబాల లక్ష్మణ్ కుమార్ పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చల్లా చల్లా రామచంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది, ఈ సందర్భంగా పుంగనూరు మండల అభివృద్ధి కోసం చర్చించారు ,అదేవిధంగా పుంగనూరు పట్టణం చౌడేపల్లి రోడ్డు లో గల హనుమాన్ వీధిలో సీసీ రోడ్డు నిర్మాణం కోసం అప్పి రెడ్డి యాదవ్ కోరగా వెంటనే రోడ్డు నిర్మాణం వేసుకోవడానికి హామీ ఇవ్వడం జరిగింది ,ఈ సందర్భంగా

నానబాల లక్ష్మణ్ కుమార్ , అప్పిరెడ్డి యాదవ్ లు మాట్లాడుతూ, పుంగనూరు నియోజకవర్గంలో ఎంతోమంది ఇన్చార్జిలను చూశాము ,కానీ ప్రతి ఒక్కరిని కలుపుకొని మంచి మనసుతో ప్రతి ఒక్కరికి గౌరవం ఇస్తూ పుంగనూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి ఎవరు ఇన్చార్జి రామచంద్రారెడ్డి దగ్గరకు వచ్చి నా వారి సమస్యలను వినిమించుకున్న వెంటనే వాటిని పరిష్కరించి తెలుగుదేశం పార్టీ ప్రతిష్టను పెంచేందుకు నియోజకవర్గంలో ప్రతినిత్యం కృషి చేస్తున్న మంచి నాయకుడు చల్లా రామచంద్రారెడ్డి గారు అని కొనియాడారు , అంతేకాకుండా కూటమి ప్రభుత్వానికి చెందిన ఎవ్వరు ఆయన దగ్గరకు వెళ్లిన వారిని ఆప్యాయతగా పలకరిస్తూ వారి సమస్యల గురించి తెలుసుకుంటూ



పార్టీ ప్రతిష్ట కోసం కృషి చేస్తున్నారన్నారు, సీసీ రోడ్డు నిర్మాణానికి అడిగిన వెంటనే హామీ ఇవ్వడంతో హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు ,ఈ కార్యక్రమంలో పుంగనూరు మండలంకు సంబంధించిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పిడుగు దాటికి యువకుడు మృతి.

**- ఇంటి పై పడ్డ పిడుగు..**



మనుబోలు. 17.10.2025(.గరుడ దాత్రి ) వెంకటాచలం మండల కేంద్రంలోని శ్రీకాంత్ కాలనీలో ఇంటిపై పిడుగు పడింది. పిడుగు దాటి ఇంట్లో ఉన్న అమ్ముటి మస్తానయ్య(26) దుర్మరణం చెందాడు. ఏకధాటిగా కురుస్తున్న వర్షాలు ఉరుములు మెరుపులకు గురు శుక్రవారాల్లో ఉరుములు మెరుపులు తోడయ్యాయి. అదే సమయంలో పిడుగు ఇంటి పైన పడటంతో ఇంట్లో ఉన్న అమ్ముటి మస్తానయ్య మృత్యువాత పడ్డాడు. సెల్ఫోన్లో స్విచ్ బోర్డు ధ్వంసం అయ్యాయి.మరో చిన్నారికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ సమాచారం అందుకున్నవెంకటాచలం సి.ఐ సుబ్బారావు ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేశారు. జనసేన సర్వేపల్లి ఇంచార్జ్ బొల్లేపల్లి సురేష్ నాయుడు ఆ పార్టీ నాయకులు ఆ కుటుంబాన్ని ఓదార్చారు. బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని ధైర్యం చెప్పారు.

# కబడ్డీ పోటీల్లో విజేతలు వీరే...


చౌడేపల్లి అక్టోబర్ 17 గరుడ రాత్రి న్యూస్
మండల కేంద్రమైన చారాలలో శుక్రవారం నిర్వహించిన అండర్ 17 అండర్ 14 డివిజనల్ స్థాయి కబడ్డీ పోటీలలో పలువురు విజేతలుగా నిలిచారు వారి వివరాలు అండర్ 17 బాలికలు చౌడేపల్లి మండల విద్యార్థులు గెలుపొందగా



వీకోట మండలం రన్నర్స్ గా నిలచారు బాలుర విభాగంలో సదుం రెండవ స్థానంలో చౌడేపల్లి అండర్ 17బాలికల విభాగంలో ప్రథమ స్థానంలో పలమనేరు ద్వితీయ స్థానంలో గంగవరం అండర్ 14 విభాగంలో బాలురు పలమనేరు విన్నర్స్ వీకోట నిలిచారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి పాల్గొని క్రీడాకారులు అందరికీ రుచికరమైన భోజన వసతి కల్పించారు మంచినీటి వసతి ఏర్పాటు చేశారు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక గ్రామ పెద్దలు బాబు నాయుడు విశ్రాంత పీడీ రామచంద్ర చాలా పాఠశాల పిడి రాజేంద్ర మండల కోఆర్డినేటర్ వెంకటేష్ శశి నూర్ అజయ్ డివిజన్లో ఉన్నటువంటి అన్ని పాఠశాలల పీడీలు పీఈటీలు ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

చౌడేపల్లి అక్టోబర్ 17 గరుడ దాత్రి న్యూస్
మండల కేంద్రమైన చౌడేపల్లి ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు అధికారులు ప్రసంగించారు ఎంపీడీవో లీలా మాధవి ఐసిడిఎస్ సిడిపిఓ రాజేశ్వరిలు ప్రసంగిస్తూ బాలికల సాధికారత వారి శక్తి లింగ సమానత్వము ఫోక్సో చట్టం గురించి



వివరించారు అనంతరం ఉపాధ్యాయుల సమక్షంలో పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు వారికి ప్రోత్సాహక బహుమతులు అందించారు ఎంఈఓ లు తిరుమలమ్మ కేశవరెడ్డి ఐసిడిఎస్ సూపర్వైజర్లు సులోచన రాధమ్మ మండలంలోని అధికారులు బాలికలు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ వైద్య సేవ పోస్టర్ ను ఆవిష్కరించిన రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు



పుంగనూరు గరుడదాత్రి ప్రతినిధి శుక్రవారం అక్టోబర్ 17 పుంగనూరు పట్టణంలో ఎన్టీఆర్ క్లినిక్ నిర్వాహకుడు దుద్యాల అప్పిరెడ్డి యాదవ్ 79 రూపాయలకే ఎన్టీఆర్ వైద్య సేవ మే 28వ తేదీన స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి జయంతి సందర్భంగా ప్రారంభించడం జరిగింది అందుకు సంబంధించి పోస్టర్లను రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు చేతుల మీదుగా 79 రూపాయలకే ఎన్టీఆర్ విద్య సేవ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది ,ఈ సందర్భంగా చినబాబు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆరాధ్య దైవం స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి పేరుతో 79 రూపాయలకే ఎన్టీఆర్ వైద్య సేవను ప్రారంభించడం ఆ పోస్టర్ ను నా ద్వారా ఆవిష్కరించడం నాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు ,ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన అప్పి రెడ్డి యాదవ్ ను అభినందించారు, నందమూరి తారకరామారావు గారు తెలుగు ప్రజల కోసం ఆయన చేసిన సేవలు ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని ఇప్పటికీ ఆయనను ఒక శ్రీకృష్ణ భగవానునిగా , శ్రీరాముడుగా , దేవతామూర్తులు ఉట్టిపడేలా, ఆయనను చూసుకుంటున్నారు, మాకు తెలిసి దేవుడంటే ఇలా ఉంటాడా అనే విధంగా ఇప్పటికీ ప్రజలు ఆయనను అత్యంత అభిమానంతో కొలుస్తుండడం విశేషం అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రజా కోర్ కన్వీనర్ నానబాల లక్ష్మణ్ కుమార్ , తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కాణిపాకం వరసిద్ధిని సేవలో ఎమ్మెల్యే మురళీమోహన్ ఇరుముడితోశబరిమలై కి బయలుదేరినఎమ్మెల్యే బృందం



కాణిపాకం అక్టోబర్ 17 ( గరుడదాత్రి న్యూస్) పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ 41 రోజులు అయ్యప్ప స్వామి దీక్షలో ఉండి శుక్రవారం కానిపాకం స్వయంభు వరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతోశివాలయం లో ఇరుముడి కట్టుకునిశబరిమలైకి బయలుదేరాడు. ఎమ్మెల్యే తో పాటు ఐరాల.యాదమరి. బంగారు పాల్యం టిడిపి కన్వీనర్లు గంగారపు హరిబాబు నాయుడు మొరార్జీ యాదవ్. ఎన్ పి ధరణి నాయుడు. ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది అయ్యప్ప స్వామి మాల ధరించి ఎమ్మెల్యేతో కలిసి వెళ్లారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈ.ఓ శ్రీ పెంచల కిషోర్ .దేవస్థానం చైర్మన్ మణి నాయుడు,ఏఈఓరవీంద్రబాబుస్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# చారాలలో అట్టహాసంగా ప్రారంభమైన కబడ్డీ పోటీలు - ప్రారంభించిన గువ్వల రమేష్ రెడ్డి



చౌడేపల్లి అక్టోబర్ 17 గరుడ దాత్రి న్యూస్
మండలంలోని పంచాయతీ కేంద్రం చారాల ఉన్నత పాఠశాలలో శుక్రవారం డివిజనల్ స్థాయి 69వ ఎస్ జి ఎఫ్ ఐ కార్యక్రమంలో భాగంగా కబడ్డీ పోటీలను అట్టహాసంగా ప్రారంభించారు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి కబడ్డీలో తొలి కూత విన్నారు పలమనేరు డివిజన్లో 10 మండలాలకు చెందిన 44 జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి అండర్ 17 అండర్ 14 బాలురు బాలికలు జట్లు పాల్గొని హోరాహోరీగా పోటీలు నిర్వహించారు వీటితోపాటు జిల్లా జట్టుకు డివిజనల్ స్థాయి కబడ్డీ ఆటగాళ్లను ఎంపిక చేసే కార్యక్రమాలు సైతం నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పూల చంద్రమౌళి విజయభాస్కర్ రెడ్డి బాబు నాయుడు పవన్ కుమార్ అర్జున్ రాయల్ వెంకటరమణ ముని వెంకటప్ప పాఠశాల ఉపాధ్యాయులు ఆయా పీడీలు పాల్గొన్నారు

# సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై దాడి అనాగరికం

చౌడేపల్లి అక్టోబర్ 17 గరుడదాత్రి న్యూస్
సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై దాడి అనాగరికమని ఎంఆర్పిఎస్ ఎంఎస్పి సీనియర్ నాయకుడు పగడాల గోవిందు నియోజకవర్గ నాయకుడు నరసింహులు అన్నారు శుక్రవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ దేశ అత్యున్నత న్యాయస్థానం



సుప్రీంకోర్టులో జస్టిస్ డిఆర్ గగోయ్ పై జరిగిన దాడికి యావత్ భారతదేశం తలదించుకునేలా ఉందన్నారు విదేశీ ఉగ్రవాదులు మన దేశంలోనే దొంగచాటుగా చొరబాటు చేసే వందలాది మందిని చంపుతున్నారని ఈ దేశంలో నాలుగు శాతం ఉన్న కొంతమంది మత ఉగ్రవాదులు ఈ దేశ రాష్ట్ర అతిని ఒకవైపు అవమానిస్తూ మరోవైపు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీహార్ పై చెప్పులు విసురుతున్నారని విదేశీ ఉగ్రవాదులకు ఈ దేశంలో ఉన్న మత ఉగ్రవాదులకు తేడా లేదని అన్నారు ఇలాంటి సంఘటనలో దేశంలో ఉన్న ప్రజల పక్షాన ఎమ్మార్పీఎస్ నిలబడి పోరాటం చేస్తామని తెలియజేశారు అనంతరం తాసిల్దార్ పార్వతికి వినతి పత్రం అందించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభాకర్, రెడ్డప్ప మల్లికార్జున సుబ్రహ్మణ్యం చిన్న సుబ్రహ్మణ్యం రవి నాగరాజా గంగాధర నరసింహులు ధనంజయ రెడ్డప్ప హరి నరసింహులు రామయ్య శంకరమ్మ నరేష్ మురళి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# 'తిరుపతి కలెక్టరేట్‌ను బాంబులతో పేల్చేస్తాం

### -' 15 రోజులుగా మెయిల్స్ -తిరుపతికి మరోసారి బాంబు బెదిరింపు)

### -కలెక్టరేట్‌లో బాంబు పెట్టినట్లు మెయిల్ పంపిన దుండగులు -తనిఖీలు చేపట్టిన బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్








తిరుపతి నగరాన్ని ఉలిక్కిపడేలా మరోసారి బాంబు బెదిరింపులు వచ్చాయి. తిరుపతి కలెక్టరేట్‌ను బాంబులతో పేల్చేస్తామంటూ గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బెదిరింపు మెయిల్ వచ్చింది. దీంతో రంగంలోకి దిగిన బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందం కలెక్టరేట్‌లోని వివిధ విభాగాలు, పరిసర ప్రాంతాలను పరిశీలించింది. కలెక్టర్ ఛాంబర్‌తో పాటు కార్యాలయంలోని వివిధ శాఖలకు చెందిన గదులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత ఎలాంటి పేలుడు పదార్థాలు లేవని నిర్ధరించారు. తిరుపతి కలెక్టర్ కార్యాలయ అధికారిక మెయిల్‌కు తమిళనాడు నుంచి బెదిరింపు మెయిల్ వచ్చినట్టు గుర్తించారు. గడచిన 15 రోజులుగా బాంబు బెదిరింపుల మెయిల్స్ వరుసగా రావడం కలకలం రేపుతోంది.

కొద్ది రోజుల క్రితమే తిరుపతి ఎస్వీ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ఈమెయిల్ ద్వారా బాంబు బెదిరింపు వచ్చింది. ఈమెయిల్‌లో సీఎం చంద్రబాబు పర్యటన కోసం ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద 5 ఆర్‌డీఎక్స్ ఐఈడీలు పెట్టినట్లు పేర్కొన్నారు. దీనికి ముందు ఈ నెల 3వ తేదీన ఈమెయిల్స్‌లో తిరుపతిలోని పలు ప్రాంతాల్లో ఆర్డీఎక్స్ పేలుడు పదార్థాలను పేల్చబోతున్నట్లు హెచ్చరికలు వచ్చాయి. ఐఎస్ఐ, మాజీ ఎల్?టీటీఈ మిలిటెంట్లు కలిసి కుట్ర పన్నుతున్నట్లు 2 అనుమానాస్పద ఈ-మెయిల్స్ వచ్చాయి. ఈ అనుమానాస్పద మెయిల్స్‌లో ఉగ్రవాదులు తిరుపతిలో 4 ప్రాంతాల్లో బాంబు పేలుస్తామని పేర్కొన్నారు. దీంతో ఆర్టీసీ బస్టాండ్, శ్రీనివాసం, విష్ణు నివాసం, కపిల తీర్థం ఆలయం, గోవిందరాజుల స్వామి ఆలయం పరిసర ప్రాంతాల్లో పోలీసులు, బాంబు నిర్వీర్య బృందాలు విస్తృతంగా తనిఖీలు చేశారు. అలానే నగరంలోని న్యాయమూర్తుల నివాస సముదాయం, కోర్టు ప్రాంగణం ప్రాంతాల్లోనూ పోలీసులు కట్టుదిట్టమైన భద్రత కల్పించారు. బీడీ టీమ్స్, స్నిఫర్ డాగ్స్ సాయంతో ప్రతి మూలనూ పరిశీలించారు.

**ఐఎస్ఐ, ఎల్టీటీఈ మిలిటెంట్ల కుట్ర?:** ఈమెయిల్ బెదిరింపుల్లో తమిళనాడు తిరువళ్లూర్ కేంద్రంగా ఐఎస్ఐ నెట్వర్క్, మాజీ ఎల్టీటీఈ మిలిటెంట్లు కుట్ర పన్నుతున్నట్లు సమాచారం ఉంది. దీన్ని సీరియస్‌గా తీసుకున్న పోలీసులు, ఇంటెలిజెన్స్ విభాగం, సైబర్ సెక్యూరిటీ విభాగాలు కలిసి దర్యాప్తు చేస్తున్నారు. బాంబు బెదిరింపుల నేపథ్యంలో తిరుపతిలో పోలీసులు గస్తీ పెంచారు. ఇప్పుడు తాజాగా మళ్లీ మరోసారి బాంబు బెదిరింపు రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు.

## శ్రీ సత్య సాయి కళ్యాణ మండపం, సూళ్లూరుపేట నందు జరగబోయే జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి - తిరుపతి జిల్లా గౌరవ కలెక్టర్ .

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ మరియు సీడప్ ఆధ్వర్యంలో 22-10-2025 తేదీన అనగా బుధవారం నాడు ఉదయం 8 గంటల నుంచి సూళ్లూరుపేట లోని శ్రీ సత్య సాయి కళ్యాణ మండపం(Sri Satya Sai KalyanaMandapam,Shar Road, Near Holy Circle,Sullurpet%)నందు జరగబోయే జాబ్ మేళా కొరకు ఈరోజు లిముఖ్య అతిథులుగా శ్రీ డా.ఎస్.వెంకటేశ్వర్,%×ూ.ా% గారు,కలెక్టర్, తిరుపతి జిల్లా వారి చేతుల మీదుగా జాబ్ మేళా పోస్టర్స్ ఆవిష్కరించడం జరిగినది.

ఇందులో భాగంగా శ్రీ డా.ఎస్.వెంకటేశ్వర్,%×ూ.ా% గారు,కలెక్టర్, తిరుపతి జిల్లా వారు మాట్లాడుతూ తిరుపతి జిల్లాలోని చదువుకుని ఖాళీగా ఉన్నటువంటి నిరుద్యోగ యువతి యువకుల కోసం,శ్రీ సిటీ, మేనకూరు సెజ్ , ఈఎంసి క్లస్టర్, తిరుపతి, మరియు చెన్నైలోని 21 బహుళ జాతీయ కంపెనీలలో 1000 పైగా ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడును. కావున ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగపర్చుకోవాలన్నారు.

ఇందులో భాగంగా జిల్లాలోని ఐదవ తరగతి పైన పదవ తరగతి లేదా ఇంటర్మీడియట్ లేదా ఐటిఐ లేదా డిప్లమా లేదా ఏదైనా డిగ్రీలో లేదా పీజీలో ఉత్తీర్ణత అయిన యువతి యువకులు ఈ మెగాజాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువతీ యువకులు క్రింద తెలుపబడిన రిజిస్ట్రేషన్ లింక్ లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవలెను మరిన్ని వివరాలకు క్రింద తెలుపబడిన మొబైల్ నెంబర్లను సంప్రదించగలరు.

రిజిస్ట్రేషన్ లింకు: https://naipunyam.ap.gov.in/user-registration

%రిజిస్ట్రేషన్ కోసం చివరి తేదీ 20-08-2025. మరియు స్పాట్ రిజిస్ట్రేషన్ కూడా కలదు.

ఇతర వివరములు కొరకు సంప్రదించండి: 9121646661, o919985056929, 9988853335.(కాల్ సెంటర్).

ఈ కార్యక్రమంలో శ్రీ చంద్రశేఖర్ గారు , జనరల్ మేనేజర్ ,డిఐసి, శ్రీ భరత్ కుమార్ రెడ్డి గారు, జోనల్ మేనేజర్, ఏపీఐఐసీ, శ్రీమతి ప్రభావతి గారు , ఏపీ డి, డిఆర్డిఏ, ఆర్.లోకనాథం గారు,జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి, ఏ.గణేష్ ,జిల్లా ప్లేస్మెంట్ ఆఫీసర్,ఏపీ ఎస్ ఎస్ డి సి, ఏ సునేషు, నాన్ టెక్నికల్ ఆఫీసర్, ఏపీ ఎస్ ఎస్ డి సి ,కే మహేష్, ఈ ఎస్సీ




కోఆర్డినేటర్, ఏపీ ఎస్ ఎస్ డి సి తదితరులు పాల్గొన్నారు.

గమనిక: జాబ్ మేళాకు( ఇంటర్వ్యూలకు) హాజరయ్యా యువతి యువకులు పైన ఇచ్చిన రిజిస్ట్రేషన్ లింకులో ఆధార్ ఓటిపి తో ట్రైనీ (%ఱత్రీుఱఅవవ =వస్త్రఱర్‌తీస్త్రఱశీఅ%) రిజిస్ట్రేషన్ చేసుకొని మరియు మీ ప్రొఫైల్ లాగిన్ అయ్యి అన్ని కంపెనీలకు అప్లై చేసుకుని అడ్మిట్ కార్డుతో ఇంటర్వ్యూలకు హాజరవ్వ వలెను

కృతజ్ఞతలతో!
ఆర్ లోకనాథం,
జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి,
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ,
తిరుపతి జిల్లా.
Enclosed:As Above photos & The Company Details.



## ఘనంగా శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి పవిత్రోత్సవాలు ప్రారంభం

తిరుపతి, 2025 అక్టోబరు 17

శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయ పవిత్రోత్సవాలు శుక్రవారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి.

ఈ సందర్భంగా ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివార్లను యాగశాలకు వేంచేపు చేసి వైదిక కార్యక్రమాల్లో భాగంగా పుణ్యాహవచనం, పంచగవ్యారాధన, రక్షాబంధనం, అన్నప్రానాయానం నిర్వహించారు. ఆ తరువాత స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం జరిగింది. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో విశేషంగా అభిషేకం చేశారు.అనంతరం సాయంత్రం 5 గంటలకు స్వామి, అమ్మవార్లు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు నిర్వహించి పవిత్ర ప్రతిష్ట నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేకశ్రేణి డిప్యూటీ ఈవో శ్రీమతి వరలక్ష్మి, సూపరింటెండెంట్ శ్రీ రాజ్‌కుమార్, ఆర్జితం ఇన్స్పెక్టర్ శ్రీ ధనశేఖర్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## శ్రీవారికి కొప్పెర హుండీ విరాళం

తిరుమల, 2025 అక్టోబర్ 17

తిరుమల శ్రీవారికి శుక్రవారం కొప్పెర హుండీ విరాళంగా అందింది. తిరుపతి సమీపంలోని కొప్పెరవాండ్లపల్లెకు చెందిన శ్రీ కొప్పెర సాయిసురేష్ ఈ మేరకు హుండీని ఆలయంలో పోటు పేష్కార్ శ్రీ మునిరత్నంకు అందించారు.

రాగి, ఇత్తడితో కలిపి తయారుచేసిన ఈ హుండీ బరువు 70 కిలోలు ఉంటుందని, దీని విలువ రూ.2.50 లక్షలని దాత తెలిపారు. తాము 1821 సంవత్సరం నుండి వంశపారంపర్యంగా స్వామివారికి కొప్పెర హుండీలు సమర్పిస్తున్నామని వెల్లడించారు.

## సంతపేట లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్



చిత్తూరు అక్టోబర్ 17 ( గరుడ దాత్రి న్యూస్,)చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ శుక్రవారం సంతపేట పరిధిలోని లోతట్టు ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. బుడమల చెరువును పరిశీలించి కట్టల అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు. చెరువు మొరవ నీరు సంతపేట రహదారులపై ప్రవహిస్తుండడంపై సత్వరం చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు పక్కన కాలువలను తవ్వి నీరు రోడ్డు పైకి రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరానగర్ లో రోడ్డుపై నీరు నిలవకుండా కల్వర్టర్ ను నిర్మించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. స్థానికంగా ఉన్న చుడా పార్కును పరిశీలించారు. విజయలక్ష్మి కాలనీ, దొంగల బావి తదితర ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. పలుచోట్ల రోడ్లపై నిలిచిన వర్షపు నీటిలోనే నడుచుకుంటూ వెళ్లి స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వర్షాల వల్ల ఎక్కడికక్కడ నీరునిలవకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బుడిమాల చెరువు నీరు రోడ్లపై ప్రవహించడం పై ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ పి నరసింహ ప్రసాద్, ఎంహెచ్వో డా. లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, స్థానిక నాయకులు మోహన్, ఈశ్వర్, నరేష్, పచ్చప్ప, శశి, అశోక్, సూరి, సురేష్, అరుణ, కుప్పన్, సంతపేట డెవలప్మెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జే.వి.వి. ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ పరీక్షల గోడపత్రికలు ఆవిష్కరణ...

.. తిరుపతి జిల్లా గూడూరు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక టవర్ క్లాక్ సెంటర్ నందు చెకుముకి సైన్స్ పరీక్షల గోడపత్రికలను జె.వి.వి. ప్రతినిధులు ఆవిష్కరించడం జరిగింది. అనంతరం జే.వి.వి. అధ్యక్షుడు వేగూరు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గత 35 సంవత్సరములుగా చెకుముకి సైన్స్ పరీక్షలు నిర్వహిస్తున్నామని ప్రజలలో మూఢనమ్మకాలు పోవాలంటే విద్యార్థి దశ నుంచే సైన్సు పట్ల అవగాహన కలగాలని



జనవిజ్ఞాన వేదిక విద్యార్థులకు చెకుముకి పరీక్షలు నిర్వహిస్తూ వారిలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిస్తూ తద్వారా వారి వారి గ్రామాలలో ఈ మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తారని చెప్పారు. చిత్తూరు జిల్లాలో సొంత బిడ్డలనే డంబెల్స్ తో కొట్టి చంపిన ప్రొఫెసర్లు ఈ మూఢనమ్మకాల కి పరాకాష్టాన్ని అని అలాంటి వాటి నుంచి బయట పడాలంటే సైన్స్ పట్ల అవగాహన అవసరమని తెలిపారు. ఈ సంవత్సరం కూడా అక్టోబర్ 18 వ తేదీన స్కూల్స్ స్థాయిలో నవంబర్ 1వ తేదీన మండల స్థాయిలో జరుగుతాయని అదే విధంగా మండల స్థాయిలో ఎంపికైన వారు జిల్లా స్థాయికి రాష్ట్రస్థాయికి అర్హత పొందుతారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేగూరు రాజేంద్రప్రసాద్, నాగరాజు, చెంచు నారాయణ, శ్రీనివాసాచారి, సురేష్, ఇబ్రహీం, రజనీకాంత్, పవన్ కుమార్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## రెచ్చగొట్టే విధంగా పోస్టులు, వీడియోలు లేదా వ్యాఖ్యలు చేస్తే చట్టపరమైన చర్యలు అనివార్యం- -జిల్లా యస్.పి. డా. అజిత వేజెండ్ల. ఐ. పి. ఎస్.



మనుబోలు. 17.10.2025.(గరుడ దాత్రి)

సోషల్ మీడియా వేదిక ద్వారా వ్యక్తులు లేదా వ్యవస్థల మధ్య విభేదాల సృష్టించేలా పోస్టులు పెడితే బిఎన్ఎస్ 353 (2) (3) సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్. పి. అజిత్ వీజేండ్ల వార్నింగ్ ఇచ్చారు.పోలీస్ శాఖను అపఖ్యాతి పరిచేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేవారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, వాస్తవాలను దాచి తప్పుడు సమాచారం లేదా అసత్యాలను దుష్ప్రచారం చేసే వ్యక్తులు, అకౌంట్లు లేదా హ్యాండిల్స్ పై చట్టపరమైన చర్యలు తప్పవనిశుక్రవారం మీడియా కి ప్రకటన విడుదల చేశారు హెచ్చరికలు. వివాదాలు, ఘర్షణలకు దారి తీసే సున్నితమైన అంశాలతో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సహాయంతో ఫేక్ కంటెంట్ క్రియేట్ చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నార. చట్టపరమైన సమాచారాన్ని పంపే ముందు నిజానిజాలు నిర్ధారించుకోవాలని లేకపోతే వారికి చట్టపరమైన చిక్కులు తప్పవని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాలు నిర్మాణాత్మకమైన, నిజాయితీతో కూడిన సమాచార మార్పిడికి వేదికగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు.

## శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం





తిరుపతి, 2025, అక్టోబర్ 17.

తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో శాస్త్రోక్తంగా శుక్రవారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. అక్టోబర్ 20న దీపావళి ఆస్థానం జరగనున్న నేపత్యంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

ఈ సందర్భంగా ఈరోజు తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహించారు. అనంతరం ఉదయం 7 నుండి 9.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అని వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రమిశ్రమాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను



ఉదయం 10.30 గంటల నుండి దర్శనానికి అనుమతించారు.ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, సూపరింటెండెంట్ శ్రీ ముని శంకరన్, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ సురేష్ బాబు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు

Printed, Published and Owned by GURAM ASHOK KUMAR, Printed at M/s. Aruna Printers, H.NO. 20-4-34/G 1, Kothapalli, TIRUPATHI, Chittoor District, Andhra Pradesh and Published from H. No. 1-86, Vembakam Village, Nagalapuram Mandalam-517 589, Chittoor District, AndhraPradesh. RNI : APTEL/2021/80255umar, RNI Title code No.APTEL15879, Phone No. 9704019532, email id : ashokngp.ap@gmail.com